


## పదవ తరగతిలోనే లక్ష్యాన్ని ఎంచుకోవాలి

-కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

-ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

2 లో..


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 01, ఆగష్టు 2024 16 పేజీలు




## గంజాయి కట్టడి మరింత

# కట్టుదిట్టం

-నేర చరిత్ర కలిగిన వ్యక్తులుగా నమోదుకు చర్యలు

-విద్యాసంస్థల్లో నార్కోటిక్ వ్యతిరేక కమిటీలు

-గంజాయికి చెక్ పెట్టే దిశగా నిఘా

### పసిగట్టేందుకు అందుబాటులోకి ప్రత్యేక కిట్లు

ప్రభాతవార్త, సూర్యాపేట:

గంజాయి క్రయ విక్రయాలు, అక్రమ రవాణా కట్టడికి ఒకవైపు ప్రభుత్వము, మరోవైపు అధికారులు చేస్తున్న ప్రయత్నాలు ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోవడంతో గంజాయి నిర్మూలనపై మరింత ఫోకస్ పెట్టారు. ప్రభుత్వము గంజాయి కట్టడిని సీరియస్‌గా తీసుకోవడంతో పోలీస్ శాఖ కూడా మరింత నిఘా పెంచింది. గంజాయి నిర్మూలన లక్ష్యంగా పోలీస్ శాఖ చర్యలు చేపట్టింది. గంజాయి వినియోగము, రవాణా చేస్తున్న వారిని గుర్తించి నేర చరిత్ర కలిగిన వ్యక్తులుగా పోలీసు రికార్డుల్లో పేర్లు నమోదు చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమం పోలీస్ శాఖ చేపట్టింది. హిస్టరీ షీటర్ల నమోదుకు న్యాయపరంగా కావలసిన దస్త్రాలను పోలీసులు సిద్ధం చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో గంజాయి

2లో...

## రెన్యూవల్ చేసి తక్షణమే..

# పంట రుణాలివ్వాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

భువనగిరి ప్రభాతవార్త:

రెండవ విడత రైతు రుణమాఫీ అయిన రైతులకు రెన్యువల్ చేసి పంట పెట్టుబడికి తిరిగి రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే బ్యాంకర్లకు సూచించారు. బుధవారం ఆయన పోచంపల్లి మండలం జుబ్లిక్ పల్లి కెనరా బ్యాంక్‌ను సందర్శించారు. రెండవ విడత రైతు రుణ మాఫీ జరుగుతన్న తీరును, వివరాలను ఆయన పరిశీలించారు. వెంట కెనరా బ్యాంక్ మేనేజర్ భిక్షమాదారి, పోంచపల్లి మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఎజాజ్ అలీ ఖాన్ ఉన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ పోచంపల్లి మండల కేంద్రంలోని వివేకానంద నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన పనులను పరిశీలించారు. త్రాగునీటి వసతి, మైనర్ రిపేర్లు, టాయిలెట్స్ పనులు, విద్యుత్ పనులు పరిశీలించారు. ఆయన వెంట పోచంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిప్రోలు విజయలక్ష్మి, మున్సిపల్ కమషనర్ వీరారెడ్డి, మున్సిపల్ ఏఈ శ్రీరాములు ఉన్నారు.



2 లో..

## ముంగిట్లోనే మురికి కూపాలు

పారిశుద్ధ్యం.. అస్తవ్యస్తం

ఖాళీ స్థలాల్లో మురుగు, ముళ్ళ పొదలు

డ్రైనేజీల్లో సైతం పేరుకుపోయిన మురుగునీరు

తూ.. తూ.. మంత్రంగా డ్రై డే..

కనుమరుగైన ప్రజాప్రతినిధుల ప్రమేయం

ఇబ్బంది పడుతున్న ప్రజలు



2 లో..

కోదాడ ప్రభాతవార్త:

మండల పరిధిలోని గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేసింది. వీధుల్లో డ్రైనేజీల్లో మురుగునీరు పేరుకుపోయి అస్తవ్యస్తంగా మారడంతో గ్రామాలు దుర్గంధ భరితంగా మారాయి. వానా కాలం ప్రారంభం కావటం విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో దోమల వృద్ధి అధికమైంది. దీంతో సీజనల్ వ్యాధులు విపరీతంగా వస్తుండడంతో ఆయా గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. గ్రామాలతోపాటు పట్టణంలో కూడా దోమల తీవ్రత క్రమేనా పెరిగింది.



దోమలతో డెం గ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా లాంటి విష జ్వరాలు అధికం గా వస్తుండడంతో మండలంలోని గుడిబండ, కాపుగల్లు, తొగర్రాయి, రామలక్ష్మీపురం, దొరకుంట, గ్రామాల ప్రజలు ఆసుపత్రులకు పరుగులు

## సామాజిక సేవలు అభినందనీయం

-మాజీ మంత్రి రామ్‌రెడ్డి దామోదర్ రెడ్డి

ప్రభాతవార్త, సూర్యాపేట:

సూర్యాపేట జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం నిర్వహిస్తున్న సామాజిక సేవ కార్యక్రమాలు అభినందనీయమని మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా

## భూసేకరణకు రైతులు సహకరించాలి

సబ్ కలెక్టర్ శ్రీదేవి

2లో...

చింతపల్లి, 31జూలై, ప్రభాతవార్త:

డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా మండల కేంద్రంలో నిర్మించనున్న రిజర్వాయర్ నిర్మాణ పనుల కోసం రైతులు తమ భూములను ప్రభుత్వానికి ఇవ్వడానికి సహకరించాలని సబ్ కలెక్టర్ శ్రీదేవి కోరారు. మండల కేంద్రంలో రైతు వేదిక కార్యాలయంలో

# కట్టడి మరింత కట్టుదిట్టం

(మొదటి పేజీ తరువాయి..)

చేయనున్నారు. గంజాయి నిర్మూలనకు చివరి బాణాన్ని సంధించే పనిలో పోలీస్ శాఖ నిమగ్నమైంది. నేర చరిత్ర కలిగిన వ్యక్తిగా పోలీసు రికార్డులో నమోదు చేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. నిత్యం పోలీసుల నిఘా వారిపై ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగాన్ని పొందే అవకాశం కోల్పోతారు. నేరాలకు పాల్పడకుండా ఉంటేనే పెట్టిన కేసులను ఎత్తివేసేందుకు అవకాశం ఉంటుంది. చివరి బాణాన్ని పోలీసులు ఎక్కు పెట్టడంతో గంజాయి కేసుల్లో నమోదైన నిందితులు ఆందోళన చెందుతున్నారు. వారిలో మార్పు తీసుకొచ్చేందుకు ప్రభుత్వము, పోలీసులు తీసుకుంటున్న చర్యలు ఏ మేరకు సఫలీకృతం కానున్నాయో వేచి చూడాలి. నేర చరిత్ర కలిగిన వ్యక్తులుగా నమోదయితే వారి కదలికలపై పోలీసుల నిఘా ఎల్లవేళలా ఉంటుంది. ఎప్పుడు పిలిస్తే అప్పుడు పోలీస్ స్టేషన్‌కు రావాలి. నెలకోసారి పోలీసులు నిందితుడి ఇంటికి వెళ్లి ప్రవర్తనను గమనిసూత్తారు. దశాబ్ద కాలం పాటు క్రమశిక్షణతో మెలిగితేనే పోలీసు రికార్డుల నుంచి పేరు తొలగించే అవకాశం ఉంటుంది. లేని పక్షంలో ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు. జీవన విధానంపై ప్రభావాన్ని చూపుతుంది. ఇది ఇలా ఉండగా గంజాయిని పసిగట్టేందుకు ప్రత్యేక కిట్లను రూపొందించారు. తెలంగాణ వ్యతిరేక నార్కోటిక్స్ బ్యూరో రూపొందించిన ప్రత్యేక కిట్లను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రాల్లో ఈ కిట్లను అందుబాటులో ఉంచారు. సూర్యాపేట జిల్లాలో 50 కిట్లు అందుబాటులో ఉంచారు. సూర్యాపేట జిల్లాలో 50 కిట్లు అందుబాటులోకి తెచ్చారరు. జిల్లాలో 23 మండలాలు ఉన్నాయి. పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఈ కిట్లను అందుబాటులో ఉంచారు. నల్లగొండ జిల్లాలో 31 మండలాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాలు ఉన్నాయి. పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఈ కిట్లను అందుబాటులో ఉంచి గంజాయికి చెక్ పెట్టేందుకు పోలీస్ శాఖ చర్యలు చేపట్టింది. గంజాయి సేవించిన 45 రోజుల తర్వాత కూడా ఈ కిట్ల సహాయంతో మూత్ర పరీక్ష చేస్తే తెలుస్తుంది. హైదరాబాద్‌కు తీసుకెళ్లి పరీక్షలు చేశారు. దీంతో నాలుగైదు రోజులు సమయం తీసుకునేది. ప్రస్తుతం ఈ కిట్ల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చు. సూర్యాపేట కేంద్రంలో నాలుగైదు రోజుల క్రితం గంజాయి తాగుతున్న అనుమానితుదులను గురించి ఈ కిట్ల ద్వారా పరీక్షలు చేయగా ఒకరికి పాజిటివ్ వచ్చింది. దీంతో పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి రిమాండ్ పంపారు. అదేవిధంగా ఆయా జిల్లాల్లో గంజాయి తాగుతున్న అనుమానితులను ఎప్పటికప్పుడు ఈ కిట్ల సహాయంతో గుర్తించి కేసులు నమోదు చేస్తున్నారు. ఈ ఏడాది సూర్యాపేట జిల్లాలో ఇప్పటివరకు 23 కేసులు నమోదు కాగా 53 మందిని అరెస్ట్ చేసి కోర్టుకు పంపారు. గంజాయి తాగిన వారిని గుర్తించేందుకు ప్రత్యేక కిట్లు ఎంతగానో ఉపయోగపడుతుండడంతో సాధ్యమైనంత తొందరలో పూర్తిస్థాయి గంజాయిని నిర్మూలించే అవకాశం లేకపోలేదు. ఆ దిశగానే ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ అప్రమత్తమయింది. అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టింది. విద్యాసంస్థల్లో కూడా పోలీస్ శాఖ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలలో ప్రహరి క్లబ్స్ ఏర్పాటు చేస్తున్నారు. విద్యాసంస్థల పరిసరాల్లో ఎలాంటి గంజాయి క్రయవిక్రయాలు జరగకూడదనే ఉద్దేశంతో ఈ క్లబ్‌లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వము నిర్ణయించిన సంగతి తెలిసిందే. విద్యాసంస్థల్లో వ్యతిరేక నార్కోటిక్ కమిటీలను కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఎవరైనా గంజాయి తాగిన, అమ్మిన వెంటనే సమాచారం తెలుసుకొని చర్యలు తీసుకునేలా ప్రహరి క్లబ్బులు, నార్కోటెక్ కమిటీలు చూడాల్సి ఉంటుంది. గంజాయిని పసిగట్టే కిట్లతో సత్ఫలితాలు సాధించే అవకాశాలు లేకపోలేదు. గంజాయి సేవించిన 45 రోజుల నుంచి మూడు నెలల వ్యవధిలో గంజాయి సేవించిన వారిని పరీక్షల్లో తెలుసుకోవచ్చు. ఎవరైనా సరే తప్పించుకునే వీలు ఉండదు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ఎంతో ఆశలు పెట్టుకొని చదివిస్తున్నారు. నేటి యువత గంజాయికి బానిసలై మంచి భవిష్యత్తును దెబ్బ తీసుకుంటున్నారు. తెలివిగల యువత పెడ మార్గాలను అవలంబిస్తూ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటుంది. దేశ అభివృద్ధికి ఉపయోగపడాల్సిన యువత గంజాయికి బానిసలు అవుతున్న నేపథ్యంలో ప్రభుత్వము పలు కోణాలలో ఆలోచించి దేశానికి ఉపయోగపడే యువతను కాపాడుకునేందుకు గంజాయి నిర్మూలనకు వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. చివరి అస్త్రంగా నేర చరిత్ర కలిగిన వ్యక్తులుగా పోలీస్ రికార్డుల్లో నమోదు చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టడంతో గంజాయి వినియోగము, అక్రమ రవాణా అరికట్టే అవకశాలు మెండుగా కనిపిస్తున్నాయి.



# ముంగిట్లోనే మురికి కుపాలు..

(మొదటి పేజీ తరువాయి..)

పెడుతున్నారు. గత పక్షం రోజులుగా ఆయా గ్రామాల ప్రజలు ఒళ్ళు నొప్పులతో కూడిన జ్వరాల బారిన పడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాపుగల్లు, తొగరాయి గ్రామాల్లో తీవ్ర ఒళ్ళుక నొప్పులతో కూడిన జ్వరంతో బాధపడుతూ కోదాడ ఖమ్మం, హైదరాబాద్ ప్రాంతాల్లో వైద్యం చేయించుకుంటున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**-దోమలు నివారించాలి**

మండల పరిధిలోని 16 గ్రామాలు ఉన్నాయి. ఆయా గ్రామ పంచాయతీల్లో అధికారులకు పాలన మొదలైనప్పటి నుండి పట్టించుకునే నాథుడే కరువైనాడు. ఇటీవల విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా ఖాళీ స్థలాలు డ్రైనేజీలు రహదారుల వెంబడి మురుగునీరు చేరి దోమలకు నిలయాలుగా మారాయి. దీంతో పగలు రాత్రి అనే తేడా లేకుండా దోమలు సంచరిస్తూ హడలెత్తిస్తున్నాయి. కాగా స్థానిక సంస్థల ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం శుక్రవారం డ్రైడే కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉండగా స్థానిక సంస్థల సర్పంచ్‌ల పదవీకాలం పూర్తవడంతో స్థానిక ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనకపోవడంతో అధికారులు తూతూ మంత్రంగా డ్రైడేని నిర్వహిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అధికారులు డ్రై డే కార్యక్రమాన్ని మరింత వేగంగా ప్రత్యేక డ్రైవ్ చేయబట్టి గ్రామాల్లో శానిటేషన్, ఫాగింగ్, వీధుల్లో బ్లీచింగ్ చల్లడం డ్రైనేజీలను శుభ్రపరచాలి. ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# భూసేకరణకు రైతులు సహకరించాలి

(మొదటి పేజీ తరువాయి..)

బుధవారం భూనిర్వాసితులతో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. డిండి ఎత్తిపోతల పథకం అనే ప్రాజెక్టు నిర్మాణ ఖచ్చితంగా జరుగుతుందని,అందుకు రైతులు సహకరించాలని ఆమె కోరారు. రైతులు తమ అభిప్రాయాలను తమకు తెలియజేసినట్లయితే ఉన్నతాధికారులకు అందిస్తామని అన్నారు.ప్రభుత్వం ఎకరానికి 12 లక్షల రూపాయలను ఇవ్వడానికి సిద్ధంగా ఉందని, ఇందుకు ఒప్పుకున్న రైతులు తమ అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు. గతంలో 5లక్షల 15 వేల రూపాయల అవార్డు ప్రకటించిన రైతులకు కూడా న్యాయం చేయాలనే దృక్పథంతో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి సుముఖంగా ఉన్నారని ఆమె తెలియజేశారు.అయితే ప్రస్తుతం 12 లక్షల రూపాయలను తీసుకోవడానికి ముందుకు వచ్చే రైతులు తమ అంగీకారాన్ని తెలియజేస్తూ ప్రభుత్వానికి డిక్లరేషన్ ఇవ్వాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా రైతులు తమ డిమాండ్‌లను తెలియజేస్తూ ఎకరానికి 50లక్షల రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని,లేదా భూమి ఇవ్వాలని,భూములను కోల్పోయిన ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలాలతోపాటు ఇంటికో ఉద్యోగం,ప్రాజెక్టుకింద నష్టపోయిన ప్రతి ఒక్కరికీ సమాన నష్టపరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు.రైతుల డిమాండ్‌లను కలెక్టర్‌కు తెలియజేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ యాదవ్ కుమార్,డిఈ సతీష్,తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలోనే లక్ష్యాన్ని ఎంచుకోవాలి

ప్రభాతవార్త, సూర్యాపేట:



జీవితానికి తొలిమెట్టు పదవ తరగతి నుండి మొదలవుతుందని జీవిత లక్ష్యాన్ని ఎంచుకొని దానికనుగుణంగా నడుచుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్ అన్నారు. బుధవారం సాయంత్రం సూర్యాపేట పట్టణంలోని గిరి నగర్‌లో గల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, హనుమాన్ నగర్‌లో గల గవర్నమెంట్ హై స్కూల్‌ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా గిరినగర్‌లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఓపి రిజిస్టర్‌ను పరిశీలించి వచ్చిన ప్రసవతి పేషెంట్‌కు అన్ని పరీక్షలు నిర్వహిస్తున్నారా సుస్మాను అడిగి తెలుసుకున్నారు. అక్కడ నుండి హనుమాన్ నగర్‌లో గల గవర్నమెంట్ హై స్కూల్‌ను సందర్శించారు. స్టాఫ్ రూమ్‌లో గల అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించి పాఠశాలలోని అన్ని గదులను పరిశీలించారు. అక్కడి నుండి 10వ తరగతి గదిని పరిశీలించారు. విద్యార్థులతో కలెక్టర్ బాగా చదివి అందరూ 10/10 పొందాలని, డిక్టేషన్ మార్కులు సాధించాలని కలెక్టర్ సూచించారు. పదవ తరగతి నుండే జీవితానికి తొలిమెట్టు మొదలవుతుందని తెలిపారు. కలెక్టర్ వెంట ప్రధానోపాధ్యాయులు వై.ఎధిపతి రావు, టీచర్ ఎండి.గౌస్, మెడికల్ ఆఫీసర్ శివప్రసాద్, ల్యాబ్ టెక్నీషియన్ సుష్మ, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలు అభినందనీయం

(మొదటి పేజీ తరువాయి..)

రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రానికి చెందిన పన్నాల మహాలక్ష్మి బిటెక్ ప్రథమ సంవత్సరం చదువుతుండగా నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థినికి రూ.50వేలు విలువ చేసే ల్యాప్ టాప్‌ను మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం స్థానిక వైట్ హౌస్‌లో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి, సూర్యాపేట జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గోదాల రంగారెడ్డి, సెక్రటరీ చిలుముల సునీల్ రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు అలుగుబెల్లి జగన్మోహన్ రెడ్డి, దండ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# భక్తి శ్రద్ధలతో సుదర్శన యాగం

నార్కట్‌పల్లి, జులై 31 ప్రభాతవార్త

శ్రీహరిహర క్షేత్రంగా విరాజిల్లుతూ భక్తుల కోరికలు తీరుస్తున్న ప్రసిద్ధ క్షేత్రం మండలంలోని గోపలాయిపల్లి శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో బుధవారం రోహిణీ నక్షత్రంను పురస్కరించుకుని ప్రతి నెల నిర్వహించే సుదర్శన యాగం ఎంతో ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.దేవాలయ వ్యవస్థాపక ఛైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరీ దేవి దంపతుల ఆధ్వర్యంలో వేదపండితులు శాస్త్రోక్తంగా యాగాన్ని నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.ప్రతి నెల పౌర్ణమి రోజులన స్వామి వారి కళ్యాణోత్సవం, రోహిణి నక్షత్రయుక్త లగ్నమున సుదర్శన హోమంలో పాల్గొని భక్తులు స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని ఆలయ చైర్మన్ కోరారు.



# లక్కారం వద్ద భారీ రోడ్డు ప్రమాదం

లిక్కర్ లారీని వెనుకనుంచి ఢీ కొట్టిన ఉల్లిగడ్డల లోడు లారీ

ఉల్లిగడ్డల లారీ డ్రైవర్ మృతి.. భారీగా ట్రాఫిక్..

*చౌటుప్పల్, జూలై 31 ప్రభాతవార్త*





చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లక్కారం స్టేజి సమీపంలో తంగేడువనం వద్ద బుధవారం తెల్లవారు జామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. పోలీసులు తెలిపిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. హై ద్రాబాద్ నుంచి ఖమ్మంకు లిక్కర్ లోడుతో వెళ్తున్న లారీ లక్కారంలోని తంగేడువనం సమీపంలోకి రాగానే అదే వైపు సంగారెడ్డి నుంచి భద్రాచలంకు ఉల్లిగడ్డలతో వెళ్తున్న లారీ అతి వేగంగా వచ్చి వెనుకనుంచి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఉల్లిగడ్డల లారీ క్యాబిన్ పూర్తిగా నుజ్జునుజ్జు అయ్యింది. క్యాబిన్‌లోనే లారీ డ్రైవర్ బోలిసారి అజయ్(35) తీవ్ర గాయాలకు గురై అక్కడిక్కడే మృతి చెంది క్యాబిన్‌లో ఇరుక్కపోయాడు. ఈ ప్రమాదంతో హైద్రాబాద్-విజయవాడ రహదారిపై కిలో మీటర్ల మేర ట్రాఫిక్ పేరుక పోయింది. ఈ విషయం తెలుసుకున్న చౌటుప్పల్ ఎసిపి పి.మధు సూదన్‌రెడ్డి సంఘటన స్థలానికి పోలీసు సిబ్బందితో చేరుకుని పరిస్థితిని సమీక్షించి రోడ్డుపై పడిఉన్న లారీను భారీ క్రేన్ల సహాయంతో తొలగించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చౌటుప్పల్ సిహెచ్‌సికి తరలించిరు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భారీ ట్రాఫిక్ నెలకొనడంతో రోజంతా ప్రయాణికులు తీవ్ర అవస్థలకు గురయ్యారు.



# ఇందిరా మహిళా శక్తి పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

: మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

*చౌటుప్పల్, జూలై 31 ప్రభాతవార్త*



మహిళలు స్వశక్తితో ఆర్థిక ప్రగతి సాధించాలన్న లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశమని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. పురపాలికలోని వీధి వ్యాపారులు, మహిళా సంఘాల సభ్యులతో బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి పథకం కింద వ్యక్తిగత రుణాలతో పాటు ఐదు, ఆరుగురు సభ్యులతో కూడిన సంఘాలకు సైతం విరివిగా రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ రుణాలతో వ్యాపారాలను చేస్తూ ఆర్థిక ప్రగతి సాధించవచ్చున్నారు. సుమారు 1500 మంది చిరు వ్యాపారులకు బ్యాంకుల నుంచి తక్కువ వడ్డీకి రుణాలు ఇప్పించడం, వారికి ప్రభుత్వాల నుంచి అన్ని రకాల పథకాలను వర్తింపజేయడం కోసం సర్వే సైతం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.వెంకటేశ్వర్ నాయక్, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, మేనేజర్ పి.లింగయ్య, టౌన్ మిషన్ కో-ఆర్డినేటర్ బి.కవిత, రిసోర్స్ పర్సన్స్, మహిళా సంఘాల సభ్యులు తదితరులున్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**కొండమల్లేపల్లి, జూలై 31 ప్రభాతవార్త:** గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చింతకుంట్ల గ్రామ పరిధికి చెందిన ఏకుల రమేష్(36) టిప్పర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అతను కొండమల్లేపల్లి నుండి డీఎం కుంటకు తన బైకుపై వెళ్లుతుండగా సాగర్ రోడ్డులో వ్యవసాయం ఉద్యానవనం దగ్గరికి చేరుకొన్న సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో తల పగిలి చేయి విరిగి పడిపోగా అక్కడి నుండి ప్రభుత్వ ఆసుప త్రి దేవరకొండ తరలించగా అక్కడ చనిపోయాడు. ఇట్టి విషయంపై తన భార్య ఏకుల లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి గుర్తు తెలియని వాహనం పట్టుకొనుటకు ఐడీ పార్టీ సిబ్బందిని పంపించడం జరిగిందని పోలీసులు తెలిపారు.

# బొర్రోళ్లగూడెంలో తాళం వేసిన ఇంట్లో భారీ చోరీ

బీరువాలో ఉన్న 12 తులాల బంగారు, 30 తులాల వెండి ఆభరణాలు, రూ.9 లక్షల నగదు అపహరణ

**చౌటుప్పల్, జూలై 31 ప్రభాతవార్త** చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామ పరిధిలోని బొర్రోళ్లగూడెంకు చెందిన ములుగు ప్రభాకర్‌కు చెందిన తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు దూరి భారీ చోరీ చేశారు. ప్రభాకర్ గత రెండు రోజుల క్రితం హైద్రాబాద్‌లో సమీప బంధువు మృతి చెందగా, కుటుంబ సమేతంగా ఇంటికి తాళం వేసి హైద్రాబాద్‌కు వెళ్లారు. తిరిగి రాత్రి ఇంటికి రాలేకపోయారు. బుధవారం ఉదయం సమీప ఇంటి వారు అటువైపు చూడగా ఇంటి తలుపులు తెరిచి ఉండటంతో ప్రభాకర్‌కు ఫోన్ చేశారు. తాము ఇంటికి రాలేదని చెప్పడంతో ఇంటి తలుపులు తెరిచే ఉన్నాయని చెప్పారు. ఒక్క సారిగా కంగుతిన్న ప్రభాకర్ ఈ విషయాన్ని వెంటనే పోలీసులకు తెలిపారు. పోలీసులు వచ్చిన సమయంలో హైద్రాబాద్ నుంచి ఇంటికి చేరుకున్న తర్వాత ఇంట్లోకి వెళ్లి చూడగా భారీ చోరీ జరిగిందని గుర్తించారు. బీరువాలో ఉన్న 12 తులాల బంగారు ఆభరణాలు, 30 తులాల వెండి ఆభరణాలతో పాటు రూ.9 లక్షల నగదును అపహరించుకెళ్లారు. ఇంటికి రాలేదు. ఇంట్లో లో మంగళవారం రాత్రి ఇంట్లో బీరువాలో ఉన్న 12 తులాల బంగారం, 30 తులాల వెండి, రూ.9 లక్షల నగదు చోరీకి గురయ్యిందని గుర్తించి ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# అనుమానిత యువకులను పోలీసులకు అప్పగించిన జైనపల్లి గ్రామస్తులు

*బీబీనగర్, జూలై 31 ప్రభాతవార్త*



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని జైనపల్లి గ్రామంలోని చెరువు సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఐదుగురు యువకులను గ్రామస్తులు పట్టుకుని పోలీసులకు అప్పగించిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఐదుగురు యువకులు గ్రామంలోని చెరువు సమీపంలో అనుమానాస్పదంగా కనిపించడంతో గ్రామస్తులు విచారించగా యువకులు పొంతనలేని సమాదానాలు చెప్పారు. దీంతో గ్రామస్తులు 100కు ఫోన్ చేసి సమాచారం అందించగా, వెంటనే బీబీనగర్ ఎస్ఐ రమేష్ స్పందించి సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని ఐదుగురు యువకులను అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు.

# రైతు బీమా నమోదు చేసుకోవాలి

**కొండమల్లేపల్లి, జూలై 31 ప్రభాతవార్త:** జూన్ 28, 2024 ముందు వరకు డిజిటల్ సంతకాలు అయ్యి ఉండి కొత్తగా పాసుపుస్తకాలు వచ్చిన రైతులందరూ వ్యవసాయ అధికారుల వద్ద రైతు బీమాను నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి పి.శ్రవణ్ కుమార్ రైతులకు సూచించారు. మండల పరిధిలోని కోల్‌ముంతల్‌పహాడ్ గ్రామ సమీపాన ఉన్న రైతు వేదికలో నమోదు చేసుకున్న రైతు బీమా దరఖాస్తు ఫారంలను ఆయన ఆకస్మికంగా వచ్చి పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ రైతు వేదికల వద్ద వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉంటారని, రైతు బీమాను నమోదు చేసుకునే వారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. రైతు రుణమాఫీ అయిన రైతులందరూ పంట రుణాలు రెన్యూవల్ చేసుకోవాలని అన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి ఎన్.వెంకన్న, విస్తరణ అధికారి ఆర్.సర్దార్లు ఉన్నారు.

## నేరాలు-దారుణాలు

# 120 కిలోల బెల్లం స్వాధీనం

-ఇద్దరి అరెస్ట్



**హుజూర్‌నగర్‌టౌన్ జూలై 31 ప్రభాతవార్త** హుజూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మేళ్లచెరువు మండలం కొత్త వెల్లటూరు కాలనీకి చెందిన దాసు వీరబాబు వాహనం టాటా ఇంట్రా వాహనంలో 120 కిలోల బెల్లం జగ్గయ్యపేట నుంచి తరలిస్తూ పట్టుబడ్డాయని ఎక్సైజ్ సిఐ నాగార్జునరెడ్డి తెలిపారు. బుధవారం తెల్లవారుజామున 3గం.ల సమయంలో 120 కిలోల బెల్లంతో పాటు 5 లీటర్ల సారాతోపాటు వాహనంను దొండపాడు వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. వాహనాన్ని సీజ్ చేయడంతోపాటు వీరబాబుపై కేసు నమోదు అలాగే అతనితోపాటు వ్యాపారి సంక వెంకటరావుపై కూడా కేసు నమోదు చేసి ఇరువురిని రిమాండ్ చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది నాగరాజు, రవి,రుక్మరెడ్డి, నాగయ్య, గోపిరెడ్డి, సంజయ్, నవీన్, మధు పాల్గొన్నారు.

# అనుమానాస్పదస్థితిలో రమణారెడ్డి మృతి

*మిర్యాలగూడ, జూలై 31 ప్రభాతవార్త*





అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి చెందిన ఘటన దామరచర్ల మండలకేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దామరచర్లలో పాత ఇనుప సామాను వ్యాపారం చేసే కంచరకుంట రమణారెడ్డి(39) కుటుంబ ఆర్థిక విషయంలో భార్యతో ఘర్షణపడి, పడకగదిలో చీరతో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. కానీ మృతుని తలకు బలమైన గాయం ఉండి, రక్తం దారగా కారిపోయి ఉండడం, మృతుని కాళ్ళు నేలను తాకి ఉండడంతో రమణారెడ్డి మృతిపై బంధువులు, స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. బలమైన వస్తువుతో కొట్టి చంపి, అపై ఆత్మహత్యకు పాల్పడ్డాడని నమ్మించేందుకు చీరతో సీలింగ్‌ఫ్యాన్‌కు వేలాడదీసినట్లుగా స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనలో భార్యతో పాటు మరికొందరి పైన అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.మృతుని పెద్దమ్మ కొడుకు చిట్యాల మధుసూదన్‌రెడ్డి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వాడపల్లి ఎస్ఐ ఇరుగు రవి తెలిపారు.

# మృతుని కుటుంబానికి నిత్యవసర సరుకుల అందజేత

**చౌటుప్పల్, జూలై 31 ప్రభాతవార్త** చౌటుప్పల్ మండలం రెడ్డిబావి గ్రామానికి చెందిన జక్కల రమేష్ యాదవ్(45) అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన కుటుంబాన్ని ఆదుకోవడానికి కాంగ్రెస్ పార్టీకి చెందిన నందగిరి పరమేష్ సమకూర్చిన 50 కిలోల బియ్యంను బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగాపురం వెంకటేశం, రాసాల వెంకటేశం, జక్కల మహేష్, నందగిరి సురేష్, గంగపురం అంజయ్య, జక్కల శంకర్, గుండ్లపల్లి స్టాలిన్, జక్కల అంజయ్య, పిసాటి శేఖర్‌రెడ్డి, నందగిరి బుచ్చయ్య, పిసాటి లచ్చిరెడ్డి, నూకల శివ తదితరులున్నారు.



# విశ్రాంత ఉద్యోగుల న్యాయమైన హక్కులను నెరవేర్చాలి

కోదాడ ప్రభాతవార్త:

విశ్రాంత ఉద్యోగుల న్యాయమైన హక్కులను ప్రభుత్వం నెరవేర్చాలి ఆ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో కోదాడ యూనిట్ ఆధ్వర్యంలో జూలై నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల సామూహిక జన్మదిన వేడుకల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వంలో తమ సమస్యల పట్ల ధర్నాలు, నిరసనలు తెలుపుకునేందుకు కూడా అవకాశం లేదని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు నేటికి ఐదు డిఏలు ఇవ్వాల్సి ఉన్నా వాటి గురించి అడిగే దిక్కే లేదన్నారు. సమస్యల పట్ల పెన్షనర్లు రాజీలేని పోరాటం చేస్తున్నారని, న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. పెన్షనర్లు సామాజిక సేవ చేస్తూ సమజానికి ఆదర్శంగా నిలవాలన్నారు. అనంతరం పుట్టినరోజు జరుపుకునే వారిని శాలువా, పూల బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ



కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వెనేపల్లి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, విశ్రాంత డీఈఓ హనుమారెడ్డి, అమృత రెడ్డి, మల్లెంపల్లి వెంకటేశ్వరరావు, పొట్ట జగన్మోహన్, విద్యాసాగర్, రఘు వరప్రసాద్, భ్రమరాంబ, శోభ తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



# శిక్షణను వినియోగించుకోవాలి

నడిగూడెం,జూలై31,ప్రభాతవార్త :



మండలంలోని తెల్లబెల్లి గ్రామంలో ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ పాఠశాలల ఉపాధ్యాయుల సమావేశం బుధవారం జరిగింది. కాంప్లెక్స్ చైర్మన్ పద్మావతి మాట్లాడుతూ .. శిక్షణను వినియోగించుకోవాలని, నేర్చుకున్న అంశాలను విద్యార్థులకు తెలియపరిచి అవగాహన కల్పించాలన్నారు. నేషనల్ ఎచ్వ్‌మెంట్ సర్వే నవంబర్ మాసంలో జరగనున్నందున విద్యార్థులను సిద్ధం చేయాలన్నారు. పాఠశాలల్లో రిజిష్టర్‌లను అబ్‌డేట్ చేసుకోవాలని, ప్రతి పాఠశాలలో లెర్నింగ్ ఔట్‌కమ్స్ క్లుప్తంగా ఉండేలా చూసుకోవాలన్నారు. విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్‌గా వెంకటేశ్వర్లు, చంద్రారెడ్డి, శ్రీనివాస్, సురేష్, వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో నందిగామ రామారావు, శ్రీనివాస్, సూరమ్మ, ప్రవీణ్, పుల్లయ్య, నాగేశ్వరరావు, వీరస్వామి, వెంకటరెడ్డి, భాస్కర్, వెంకన్న, ఓంకారయ్య, శ్రీధర్‌రెడ్డి, భద్రారెడ్డి, బాబు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ ఎడమ కాలువ నీరు విడుదల చేయాలి

నడిగూడెం,జూలై31,ప్రభాతవార్త :



నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో ఎడమ కాలువ నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏనుగుల వీరాంజనేయులు కోరారు. ఎడమ కాలువ కింద రైతులు వరినారుమల్లు పోసి సిద్ధంగా ఉంచారని అన్నారు. ఎక్కువ నాట్లు వేసేందుకు రైతులు సిద్ధంగా ఉన్న నేపథ్యంలో సాగర్ విడుదల చేయాలన్నారు. నాట్లు వేసే కార్యక్రమం కొనసాగున్నందున వెంటనే సాగర్ నీరు విడుదల చేసి రైతులకు న్యాయం చేయాలని వీరాంజనేయులు కోరాడరు.

# రాష్ట్రంలో అన్ని జిల్లాలలో డిఇవో పోస్టులను భర్తీ చేయాలి

నేలకొండపల్లి, జూలై 31 ప్రభాతవార్త:



రాష్ట్రంలో విద్యావ్యవస్థ పటిష్టంగా ఉండేందుకు అన్ని జిల్లాలలో డిఇవో పోస్టులను భర్తీ చేయాలని టియుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. బుధవారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు స్దానిక విలేకరులతో చావా రవి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గానికి ఒక డిప్యూటీ డిఇవో పోస్ట్‌ను ప్రమోషన్ ద్వారా ఇవ్వాలని, అన్ని మండలాలకు ఎంఇవో పోస్టులను భర్తీ చేయాలని ఆయన చెప్పారు. రాష్ట్రంలో 20వేల మంది ఉపాధ్యాయులకు ప్రమోషన్‌లు వచ్చాయని, 47 వేల మందకి బదిలీలు జరిగాయని ఆయన చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో 97శాతం మంది ఉపాధ్యాయులకు ప్రమోషన్‌లు, బదిలీలు జరిగాయని ఆయన అన్నారు. ఎస్‌టిజి ఉపాధ్యాయులు బదిలీ అయినప్పటికి వారికి ఇంకా రిలీవ్ ఆర్డర్ రావలసి ఉందని, వెంటనే వారికి పోస్టి ంగ్‌లు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అన్ని ఖాళీలు భర్తీ చేయాలని, ఇందు కోసం మరొక డిఎస్‌సిని ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల హెడ్మాస్టర్‌లు, స్కూల్ అసిస్టెంట్లకు నెలవారీగా ప్రమోషన్‌లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు. పాఠశాలలో పారిశుద్ధ్యపు కార్మికులను నియమించాలని, భోదనేతర సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని ఆయన చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ జీవోను వెంటనే అమలు చేయాలని, ఉపాధ్యాయులకు ఇస్తామని ప్రకటించిన రెండు డిఏలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆయన చెప్పారు. ఉపాధ్యాయులకు రెండవ పిఆర్‌సి అమలు చేయాలని, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను అంగన్‌వాడీలలో కలపాలనే ఆలోచనలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని ఆయన చెప్పారు. విద్యారంగాన్ని బలోపేతం చేసే విధంగా ప్రభుత్వ సంస్కరణలు ఉండాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో టియుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు జివి నాగమల్లేశ్వరరావు, జిల్లా ఆడిట్ కమిటి సభ్యులు రావెళ్ళ అరవిందకుమార్, నేలకొండపల్లి మండల టియుటిఎఫ్ బాధ్యులు తొర్తి గురవయ్య, సంఘం మండల కార్యదర్శి అయినాల గోవిందరావు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు వల్లంచెట్ల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

-ఎస్ఐ ప్రవీణ్ కుమార్

మునగాల ప్రభాతవార్త:



బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన వారిపై నిఘా ఉంటుందని అన్నారు. రాత్రి వేళలో రోడ్లపై హల్చల్ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలను అసౌకర్యానికి గురి చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఎవరైనా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే డయల్ 100 ద్వారా సమాచారం ఇవ్వాలని ప్రజలను ఆయన కోరారు.

# మహిళ జర్నలిస్ట్ మెండెం రమణ మృతి తీరని లోటు

హుజూర్‌నగర్‌రూరల్ జూలై 31 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండలం శ్రీనివాసపురం గ్రామానికి చెందిన మహిళ జర్నలిస్ట్, మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షురాలు మెండెం రమణ ఆకస్మిక మరణం బాధాకరమని బిఆర్ఎస్ నాయకులు రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. బుధవారం శ్రీనివాసపురంలోని మెండెం రమణ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నవీన్‌కుమార్ మాట్లాడుతూ ఉద్యమ నాయకురాలు, బహుజన మహిళ ముద్దుబిడ్డ, నిరంతరం బహుజనుల అభ్యున్నతికోసం పోరాడి పేదప్రజల అభివృద్ధి కోసం కృషి చేసిన నాయకురాలని అన్నారు. రమణ మృతి దళిత వర్గాలకు తీరనిలోటని తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బహుజన్ సమాజ్‌పార్టీ ఇంఛార్జ్ కొండమీది నర్సింహారావు, పిడమర్తి దశరథ, పిడమర్తి శ్రీను, సాలె రామారావు, బచ్చలకూరి ప్రసాద్, నందిగామ గోవిందు, అమరవరపు వెంకటేశ్వర్లు, మేరిగ మట్టపల్లి తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలకు వాటర్ ఫిల్టర్ బహుకరణ

నడిగూడెం,జూలై31,ప్రభాతవార్త :

స్థానిక బాలుర ఉన్నత పాఠశాలకు పదవి విరమణ పొందిన ఉపాధ్యాయురాలు శంకుతల బుధవారం రూ.25వేలు విలువ చేసే వాటర్‌ఫిల్టర్, కాంబాస్కులు, బెల్ట్‌లను బహూకరించారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా శంకుతలను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. పాఠశాలకు, విద్యార్థులకు ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ నర్సింహారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

నడిగూడెం,జూలై31,ప్రభాతవార్త :

విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని పెండింగ్‌ల్లో ఉన్న ఫీజు రియంబర్స్మెమెంట్ ఉపకరావేతనాలను విడుదల చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు. ప్రభుత్వం ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో విద్యారంగానికిసరిపడానిధులను కేటాయించడం లేదని విమర్శించారు. ఉపకార వేతనాలు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం జాబ్‌క్యాలెండర్‌ను విడుదల చేసి ఉద్యోగుల ఖాళీలపై అసెంబ్లీలో ప్రకటన చేయాలన్నారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. యేడ్ల తరబడి ఫీజు రియంబర్స్మెంట్ జరగలేదని, ఉపకార వేతనాలను మంజూరు చేయడం లేదని సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యా రంగాన్ని నిర్వీర్యం చేయకుండా బలోపేతానికి కృషి చేయాలని ప్రభత్వాన్ని కోరారు.

# రైతులకు రుణమాఫీ చేయడం హర్షణీయం

నేలకొండపల్లి, జూలై 31 ప్రభాతవార్త:



కాంగ్రేస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో భాగ ంగా రైతులకు రుణమాఫీ చేయడం హర్షణీయమని జిల్లా కాంగ్రేస్ నాయకుడు మైసా శంకర్ వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి నందు విలేకరులతో మైసా శంకర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రేస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని తప్పక నెరవేర్చుతుందని ఆయన చెప్పారు. ఆగస్టు 15వ తేదీ నాటికి రెండు లక్షల రుణమాఫీ జరుగుతుందన్నారు. రైతులకు రుణమాఫీ చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం లోని ప్రతి ఒక్కరికి రైతుల పక్షాన ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# రఘురామకృష్ణ సేవలు మరువలేనివి

## - ఘనంగా వీడ్కోలు వేడుకలు



*బచ్చన్నపేట, జూలై 31 ప్రభాతవార్త :*
ఎంపీఓగా, ఎంపీడీవోగా బచ్చన్నపేట మండలానికి రఘురామకృష్ణ అందించిన సేవలు మరువలేనివని పంచాయతీ కార్యదర్శులు, కారోబార్‌లు, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లు కొనియాడారు. బచ్చన్నపేట నుంచి బదిలీల్లో భాగంగా లింగాలఘణపురంకు వెళ్లుతున్న సందర్భంగా బుధవారం మండలపరిషత్ కార్యాలయంలో ఘనంగా ఆయనకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. పంచాయతీ కార్యదర్శుల సంఘం, గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం, ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగుల సంఘం ఆధ్వరనయంలో బుధవారం ఎంపీడీవో రఘురామకృష్ణకు పూలమాలవేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు ప్రశాంత్, భాను, రాధాకృష్ణ, తెలుకంటి మురళి మాట్లాడుతూ ఎంపీఓ, ఎంపీడీవోగా రెండు పదవులను ఎంతో బాధ్యతతో నిర్వర్తించిన రఘురామకృష్ణ అందరితో అన్యోన్యంగా ఉండేదన్నారు. రాజకీయ పార్టీలు,అన్నిశాఖల అధికారుల మన్ననలను పొందారని తెలిపారు. గ్రామాల్లోకి తెల్లవారేసరికి వెళ్లి పల్లెప్రగతి పనుల పర్యవేక్షణ, జీపి రికార్డుల తనిఖీలు, ప్రగతి పనుల వివరాలు, అభివృద్ధి పనులపై పర్యవేక్షణ జరపడంలో ఆయనకు సాటి ఎవరూ రారన్నారు. పంచాయతీ కార్యదర్శులకు, కారోబార్లకు రికార్డుల మెయింటనెన్స్‌పట్ల ఎంతో అవగాహన కల్పించారన్నారు. సమావేశాలు ఏర్పాటుచేసి ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ఆయన ముందుండేవారని, ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగుతామని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు ప్రశాంత్ ఆచార్య, భాను, రాజశేఖర్, రాధాకృష్ణ, రాజశేఖర్, శ్రీనివాస్,మధు, కరుణాకర్, ప్రశాంత్,మోకు కవిత, బృంగి రూపాచైతన్య, సౌజన్య,కిరణ్, సతీష్‌రెడ్డి, దేవిప్రసాద్, అనిలాజ్, ఉపేందర్, రమేష్, వెంకటేశ్, శ్రీనివాసచారి, నర్సింహాచారి, నరేష్ భరత్‌కుమార్, టేకులపల్లిరాజు, గొల్లపల్లి బాబుగౌడ్, శ్రీనివాస్, నాగయ్య, శ్రీనివాస్, అశోక్, లలిత, శ్యామల, చక్రధర్, మురళి, రాజేశ్వర్, బాబు, మినలాపురం అశోక్, అంజయ్య, సోమయ్య, కృష్ణమూర్తి, పద్మ, మంగ, కార్యాలయ సూపరింటెండెంట్ సిబ్బంది కృష్ణకుమారి, పంకజ, ప్రసన్న, నాగరాజు ఎంపీడీఓను ఘనంగా సన్మానించారు.

# ఉపాధ్యాయుని వీడ్కోలు సన్మానం

*తరిగొప్పుల, జూలై 31 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలోని స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో తీగల సిద్ధిమల్లయ్య ఉద్యోగ విరమణ ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బానోతు రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులను ఉన్నతస్థాయికి తీసుకొచ్చేందుకు అహర్నిశలు కృషిచేసి పదవీవిరమణ పొందడం సంతోషించ దగిన విషయమన్నారు. తన ఉపాధ్యాయ అనుభవ జీవితంలో ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా సిద్ధిమల్లయ్య తీర్చిదిద్దారని గుర్తుచేశారు. అనంతరం పదవీ విరమణ ఉపాధ్యాయుడు సిద్ధిమల్లయ్య మాట్లాడుతూ తనకు సహకరించిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సహచర ఉపాధ్యాయులు సిద్ధిమల్లయ్య దంపతుకలు శాలువాలు కప్పి జ్ఞాపకలు అందచేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి భగవాన్, నోడల్ ఆఫీసర్ నెలుట్ల జానకి, ఉపాధ్యాయులు విజయ్, యూసుఫ్, పాషా, శ్రీనివాస్, నాగరాణి, కవిత, అజహర్, సుల్తానా, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, బాబు,మహాలక్ష్మీ, సురేందర్ పాల్గొన్నారు.

# ఘనంగా పోరెడ్డి మల్లారెడ్డి జన్మదిన వేడుకలు

*లింగాలఘణపురం, జూలై 31 ప్రభాతవార్త :*



స్పోర్ట్స్ అకాడమి డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్ పోరెడ్డి మల్లారెడ్డి జన్మదిన వేడుకలను పీఎంఆర్ యువసేన ఆధ్వరంలో ఘనంగా నిర్వహిం చారు. బుధవారం లింగాలఘణపురం మండలకేంద్రంలోని దీప్తి ఫంక్షన్ హాల్‌లో జరిగిన జన్మదిన వేడుకల సందర్భంగా పోరెడ్డి మల్లారెడ్డి కేక్ కట్‌చేశారు. ఈసందర్భంగా జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి హాజరై మల్లారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. అదేవిధంగా జిల్లా కాంగ్రెస్‌నాయకులు గోదల వంశీధర్‌రెడ్డి మల్లారెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు- విత్తన దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

*జనగామ టౌన్, జూలై 31 ప్రభాతవార్త :*



జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా వ్యవసాయ శాఖ అధికారులు జిల్లా వ్యాప్తంగా ప్రతీ బుధవారం ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల షాపులను ఆకస్మికంగా తనిఖీలు చేపడుతున్నారు. ఈసందర్భంగా పట్టణంలోని సుదర్శన్ ఫర్టిలైజర్స్, దేవరుప్పుల మండలంలోని గోల్కొండ రామాంజనేయ ఫర్టిలైజర్స్, తరిగొప్పుల మండలకేంద్రంలోని శ్రీరామ ఫర్టిలైజర్స్, రఘునాథపల్లి మండలంలోని శ్రీరాజరాజేశ్వరి, ఫర్టిలైజర్స్ షాపులను మండల వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా గ్రౌండ్‌స్టాక్, ఈ-పాస్ సేల్స్‌లను పర్యవేక్షించారు. అదేవిధంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్‌కుమార్ రఘునాథపల్లిలోని సిరి ఫర్టిలైజర్స్‌లో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి సంబంధిత రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈసందర్భగా స్టాక్ నిల్వలను పరిశీలించి ఆరుగాలం కష్టించి పంట పండించే రైతుకు వెన్నుదన్నుగా నిలవడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు.

# పౌరహక్కులపై ప్రతీ ఒక్కరికి అవగాహన కలిగిఉండాలి

## -తహసీల్దార్ హుస్సేన్

*దేవరుప్పుల, జూలై 31 ప్రభాతవార్త :*



రాజ్యాంగం ద్వారాకల్పించిన పౌరహక్కులపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని దేవరుప్పుల తహసీల్దార్ హుస్సేన్ అన్నారు. దేవరుప్పుల మండలం కామారెడ్డి గూడెంలో బుధవారం పౌరహక్కుల దినోత్సవాన్ని తహసీల్దార్ హుస్సేన్ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ కుల మతాలకు అతీతంగా ఉండాలని, పౌరహక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషిచేయాలన్నారు. డిప్యూటీ తహసీల్దార్ నవీన్‌కుమార్, ఆర్ఐ లు రాజు, ఆంధ్రయ్య, పోలీస్ కానిస్టేబుల్ యాకూబ్, కార్యాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎస్ఐ సృజన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ నాయకులు

*దేవరుప్పుల, జూలై 31 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండల నూతన ఎస్ఐగా ఇటీవల పదవీబాధ్యతలు చేపట్టిన సృజన్ కుమార్‌ను బుధవారం దేవరుప్పుల మండల బీజేపీ అధ్యక్షుడు కాసాని సత్తయ్య యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా ఎస్ఐ సృజన్‌కుమార్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి సృజన్, మండలపార్టీ అధ్యక్షుడు భాగాల నవీన్‌రెడినడ, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి అజయ్, ఇల్లందుల భాస్కర్, గోలి ఉప్పల్‌రెడ్డి, సంగిరాజు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థికసాయం అందించిన పెయింటర్ యూనియన్

*పాలకుర్తి, జూలై 31 ప్రభాతవార్త :*



మండలం లోని మంచుప్పుల గ్రామానికి చెందిన పెయింటర్ బాణాల ప్రశాంత్ మరణించగా శ్రీసోమేశ్వర పెయింటర్ యూనియన్ ఆధ్వర్యంలో వారి ప్రశాంత్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేలు ఆర్థికసాయం అందచేశారు. యూనియన్ అధ్యక్షులు గాదెపాక భాస్కర్, మండల జనరల్‌సెక్రటరీ గాదెపాక సోమన్న, మండల గౌరవ అధ్యక్షులు గాయాల రవి, మాజీ మండల అధ్యక్షులు ఎడవెల్లి అజయ్, ఇరుగు అశోక్, దండంపెల్లి ఆంజనేయులు, పాలడుగు ప్రవీణ్, గాదెపాక మల్లేశ్, యాటల ప్రవీణ్, పడమటి మహేష్, ప్రశాంత్, రాజు, అశోక్, నరేష్, సాయి, మహేందర్ పాల్గొన్నారు.

# మండల పంచాయతీ అధికారికి వీడ్కోలు సన్మానం

*తరిగొప్పుల, జూలై 31 ప్రభాతవార్త :*
మండలపంచాయతీ అధికారి ఆగా మిస్బా ఆలం వీడ్కోలు సమావేశం స్థానిక రైతు వేదిక భవనంలో అధికారులు, అన్నిగ్రామాల కార్యదర్శుల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఎంపీవో ఆలం మండల అభివృద్ధి కొరకు అందించిన సేవలు అత్యున్నతమైనవని, తన 38సంవత్సరాల అనుభవంలో పై స్థాయి అధికారుల నుంచి కిందిస్థాయి అధికారుల వరకు సమన్వయ పరుచుకుంటూ ముందుకు సాగారని, తమ విశ్రాంత జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈసందర్భంగా ఎంపీఓ ఆలం తన వీడ్కోలు సమావేశానికి వచ్చిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్వో నాగేశ్వర చారి, డీఎల్‌పీవో పార్థసారతి, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, తాజామాజీ సర్పంచ్‌లు, ప్రత్యేకాధికారులు, అన్నిగ్రామాల కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# నిత్యావసర సరుకుల పంపిణీ

*తరిగొప్పుల, జూలై 31 ప్రభాతవార్త :*
మండలపరిధిలోని అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన మామిడాల బుచ్చయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించాడు. గ్రామానికి చెందిన రెయిన్‌బో యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకం రాజు ఆధ్వర్యంలో బుధవారం మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. ఈసందర్భంగా 25కిలోల బియ్యం, నిత్యావసర సరుకులను అందచేశారు. భోగం అనూప్, జొన్నగోని రాజు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ల పట్టివేత

*బచ్చన్నపేట, జూలై 31 ప్రభాతవార్త :*
దేవరుప్పుల మండలకేంద్రంలోని వాగునుంచి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను ఎస్ఐ సృజన్‌కుమార్ పట్టుకుని కేసునమోదు చేసినట్లు తెలిపారు. ఎస్ఐ సృజన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం తనకు అందిన సమాచారం మేరకు పోలీసు సిబ్బందితో అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా చేస్తున్న జోగు శ్రీకాంత్, కాసాని లింగస్వామి లను అదుపులోకి తీసుకుని ట్రాక్టర్ల యజమానులపై కేసునమోదు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సదానందం, హెడ్‌కానిస్టేబుల్ శ్యామ్, కానిస్టేబుల్ యాకూబ్,యాకేష్; అశోక్, మసూద్ పాల్గొన్నారు.

# ఆధునిక పరికరాలపై అవగాహన

## రైతులకు సబ్సీడీలో పరికరాల పంపిణీ
## మన అగ్రిటెక్ ఎండి పాశికంటి రమేష్

*పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, జులై 31, ప్రభాతవార్త*

కంపెనీ ద్వారా సబ్సిడీలో ఆధునిక పరికరాల పంపిణీతో పాటు ఆధునిక పరికరాలపై అవగాహన కార్యక్రమాన్ని వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లోని మన అగ్రిటెక్ సంస్థ ఎండి పాశికంటి రమేష్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఛాంబర్ ఆఫ్ కామర్సు చైర్మన్ బొమ్మినేని రవీందర్, డైరెక్టర్సు మార్కెట్ కార్యదర్శి నిర్మల, గ్రేడ్ 2 కార్యదర్శి రాము, మార్కెట్ మాజీ డైరెక్టర్ పిన్నింటి వెంకట్రావు విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ రైతులు పెద్దఎత్తున పాల్గొనగా అందులో సబ్సిడీలో పరికరాలు తీసుకున్న లబ్దిదారులకు అర్జున్ కంపెనీ వారి పరికరాలు టిల్లర్లు, తైవాన్ స్ప్రేయర్స్, బాటరీ స్ప్రేయర్సు, ఇతర పరికరాలు రైతులకు ప్రత్యేకమైన రాయితీల్లో పంపిణీ చేస్తూ వాటిపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం మన అగ్రిటెక్ ఎండి మాట్లాడుతూ యావత్ ప్రపంచానికి పట్టెడన్నం పెట్టె అన్నదాతలకు ఆధునిక పరికరాలతో తక్కువ ఖర్చుతో వ్యవసాయానికి అనుగుణంగా రైతుల మేలు జరిగే విధంగా మన అగ్రిటెక్



సంస్థ ద్వారా తనవంతుగా రైతన్నలకు ఆధునిక వ్యవసాయంపై ఆసక్తి కలిగేలా ఇలాంటి కార్యక్రమాలు ప్రతిఏటా చేపడుతున్నామని, ఈ అవకాశాన్ని రైతన్నలు సద్వినియోగం చేసుకుని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకుని అధిక దిగుబడులు సాధించి రైతే రాజుగా ఉన్నపుడే దేశం సుభిక్షంగా ఉంటుందని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏనుమాముల ఎస్ఐ రాజు, మన అగ్రిటెక్ సిబ్బందితో పాటు రైతులు పాల్గొన్నారు.

# పదవి విరమణ అనంతరం సేవా కార్యక్రమాల్లో పాల్గొనండి

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

*వరంగల్ క్రైమ్, జులై 31, ప్రభాతవార్త :*

పదవీ విరమణ అనంతరం పోలీస్ అధికారులు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారులకు సూచించారు. వరంగల్ పోలీస్ విభాగంలో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి బుధవారం పదవీవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ ఘనంగా సత్కరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ పదవీ విరమణ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గొని, పదవీవిరమణ చేస్తున్న అదనపు డీసీపీ రాగ్యానాయక్, ఇన్స్‌పెక్టర్ దామోదర్, ఎసైలు గాలిబ్ షరీఫ్, కుమారస్వామి, ఎ.ఎస్.ఐలు సుధాకర్, మక్బూల్ మోహినుద్దీన్, ప్రేమ్ సాగర్, ముసలయ్య, జైపాల్‌రావు, వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ అంజయ్యలను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదగా ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా పోలీస్ శాఖలో పనిచేయడంమే కాకుండా క్లిష్టసమయాల్లో విధులు నిర్వహించి నేడు



శాంతియుతమైన వాతావరణం కల్పించడంలో వీరు ప్రధాన కారుకులని నేటి తరం పోలీసులకు వీరు స్పూర్తిగా నిలుస్తారని, ముఖ్యంగా పోలీసులు తమ విధుల్లో రాణించడం ప్రధాన కారణం వారి కుటుంబ సభ్యులని, కుటుంబ సభ్యులు ఇచ్చిన సహకారంతోనే పోలీసులకు అప్పగించిన పనుల్లో రాణిస్తున్నారని, పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో అదనపు డీసీపీలు సంజీవ్ సురేష్ కుమార్, ఏసీపీ అనంతయ్య, ఆర్.ఐలు శ్రీనివాస్, స్పర్జన్ రాజ్, సతీష్, ఆర్.ఎస్.ఐ శ్రవణ్ కుమార్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శోభన్ కుమార్‌తో పాటు పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పోలీసులు నిజాయితీతో ప్రజలకు సేవలందించాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

*వరంగల్ క్రైమ్, జులై 31, ప్రభాతవార్త :*

పోలీస్ స్టేషన్ వచ్చే బాధితులకు నిజాయితీ సేవలందించాలని పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బందికి సూచించారు. వార్షిక పోలీస్ స్టేషన్ల తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు స్టేషన్ ఇన్స్‌పెక్టర్ శివకుమార్ పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్‌లో విధులు నిర్వహించే సిబ్బంది కిట్ ఆర్టికల్స్ పరిశీలించారు. పిదప పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసికెమెరాలు, సన్నిహిత సిబ్బంది పనితీరును పరిశీలించడంతోపాటు పెండింగ్‌లో ఉన్న తీవ్రమైన నేరాల సి.ఇ. ఫైల్స్, స్థిరాస్తి చోరీలు, ఐటీ కేసుల ప్రస్తుత స్థితిగతులపై పోలీస్ కమిషనర్ రికార్డులను తడువుగా తనిఖీ చేశారు. అలాగే పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన రికార్డులను పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహిస్తే సహించేది లేదని, ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని పోలీస్ స్టేషన్ పరిదిలో రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని, అలాగే ఆస్తి నేరాలకు పాల్పడే వారిపై నిఘా పెట్టాలని, అరెస్ట్





చేసిన ఇతర రాష్ట్రాలకు చెందిన నేరస్తుల సమాచారాన్ని సంబంధిత రాష్ట్రాలకు అందజేయాలని, పోలీస్‌స్టేషన్ పరిధిలో తిరిగే అనుమానితుల సమాచారాన్ని సేకరించాలి. కష్టంలో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు పోలీసుల స్వాంతన చేకూర్చాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే పిర్యాదు దారులతో మర్యాద పూర్వకంగా ప్రవర్తిస్తూ వారు ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులు, సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ ఇన్స్‌పెక్టర్ శివకుమార్‌తో పాటు ఎస్ఐలు ఇతర పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# సేవా కార్యక్రమాలే లయన్స్‌క్లబ్ లక్ష్యం

*కట్టంగూర్,జూలై 31,ప్రభాతవార్త*





సేవా కార్యక్రమాలే లయన్స్‌క్లబ్ లక్ష్యమని నల్లగొండ లయన్స్ క్లబ్ నాయకులు బీరం మోహన్‌రెడ్డి, పర్నె చంద్రారెడ్డి, ప్రదీప్‌కుమార్‌లు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని అంబేద్కర్‌నగర్, ముత్యాలమ్మ గూడెం తదితర పాఠశాలల్లోని విద్యార్థిని విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, నోటు బుక్కులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎం అంబటి అంజయ్య, శ్రీనివాస్, అశోక్‌రెడ్డి, పాపిరెడ్డి, హెచ్‌ఎం నాయిని ఇందిరాదేవి, స్వరూపారాణి, మేడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటమ్మ మృతికి మాజీ జడ్పీటిసి మాద సంతాపం

*కట్టంగూర్, జూలై 31,ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన ఊట్కూరి వెంకటమ్మ అనారోగ్యం తో మృతిచెందడంతో కట్టంగూర్ మాజీ జడ్పీటిసి మాద యాదగిరి నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అంద జేశారు. నివాళులర్పించి వారిలో మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు మేడి ఇద్దయ్య, చెరుకు సైదులు, మిట్టపల్లి శివశంకర్, గోశిక అంజన్‌కుమార్, పోగుల చంద్రయ్య, మర్రి రాజరత్నం, రెడ్డిపల్లి వీరస్వామి, యర్కల శశిధర్, ఐతగోని సైదులు, అంబేద్కర్, మేడి నాగార్జున, ఉట్కూరి శ్రీను, మేడి ఈశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# దర్మారంలో పోలీసుల కార్టన్ సర్చ్

*నడికూడ,ప్రభాతవార్త:*

హన్మకొండ జిల్లా నడికూడ మండలం దర్మారం గ్రామంలో బుదవారం ఉదయం పోలీసులు కార్టన్ సర్చ్ నిర్వహించారు. వరంగల్ సీపి అంబర్‌కిషోర్ జ ఐపిఎస్ ఆదేశాల మేరకు పరకాల ఏసీపి కిషోర్‌కుమార్ ఆద్వర్యంలో కార్టెన్ సెర్చ్



నిర్వహంచారు. సరైన పత్రాలు లేని 28 టూ వీలర్స్, మూడు ఆటోలకు 13,100 రూపాయల జరిమానా విదించారు. రెండు బెల్ట్ షాపుల వద్ద 4950 రూపాయల విలువ గల మద్యాన్ని స్వాదీనం చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం గ్రామంలో కార్యక్రమం ఏర్పాటు చేసి ఏసిపి మాట్లాడుతూ సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. యువత గంజాయి వంటి మత్తు పానీయాలకు బానిసలు కావద్దని సైబర్ నేరాలపై యువత అవగాహన పెంచుకోవాలని అలాగే రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పరకాల సీఐ క్రాంతికుమార్, ఆత్మకూర్ సీఐ సంతోష్ కుమార్, శాయంపేట సీఐ రంజిత్‌కుమార్, పరకాల సబ్ డివిజన్ ఎస్సైలు, 30 మంది సిబ్బంది పాల్గొన్నారు

# తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించాలి

## - నేటినుంచి 7వరకు తల్లిపాల వారోత్సవాలు
## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

*జనగామ కలెక్టరేట్, జూలై 31 ప్రభాతవార్త :*

తల్లిపాల ఆవశ్యకతపై ప్రజలకు, ముఖ్యంగా గర్భిణీలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో తల్లిపాల వారోత్సవాలకు సంబంధించిన గోడపత్రికను పలువురు అధికారులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బిడ్డపుట్టిన ఒక గంట లోపు ముర్రుపాలు తాగించాలని, దీంతో చిన్నారుల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందని, తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రజలకు వివరించాలన్నారు. ఆగస్టు



1నుంచి 7వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ప్రసూతి ఆస్పత్రులలో ప్రసవించే తల్లులకు తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రణాళికా ప్రకారం అన్నిఅంగన్‌వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించి విజయవంతం చేయా లన్నారు. కార్యక్రమంలో మహిళా శిశుసంక్షేమ అధికారిణి జయంతి, డీఎంహెచ్‌ఓ హరీష్‌రాజ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## పదవి విరమణ పొందిన ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం

<u>చింతపల్లి,31జూలై,ప్రభాతవార్త:</u>

చింతపల్లి మండలం ప్రాథమిక పాఠశాల కుర్మపల్లిలో ఎస్జిటిగా విధులు నిర్వహిస్తున్న బి.పద్మజ నాయకుడుకి బుధవారం ఘనంగా పదవి విరమణ సన్మానం కార్యక్రమం కుర్మపల్లి హెడ్మాస్టర్ నారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ముదిగొండ రాజశేఖర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ పద్మజానాయుడు ప్రభుత్వ ఎస్జిటి టీచర్‌గా చింతపల్లి మండలంలోనే సుమారు 28 సంవత్సరాలు పని చేసి ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పారని అన్నారు. అంకితభావంతో పనిచేసే వృత్తికి గౌరవం తీసుకొచ్చారని ఆమెను కొనియాడారు.ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు, జిల్లా కార్యదర్శులు గేర నరసింహ,కృష్ణారెడ్డి,కె.యాదగిరి, మండల



అధ్యక్షులు జింకల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎం.కొండలు, పిఎస్‌యుటిఎఫ్ సీనియర్ నాయకులు శ్రీరాములు, సంపత్, కె.చిన్న, వెంకటేశ్వర్లు,హనుమంతు నాయక్,ఆడిట్ కమిటి కన్వీనర్ ఆనంద్ బాబు,జి.శ్రీరాములు సిలువేరు.నారాయణ,తస్లీమ్,నారాయణరెడ్డి, మండల నోడల్ ఆఫీసర్ నీరుడు అంజయ్య మండల విద్యాధికారి గురువారావు, కాంప్లెక్స్ ప్రధానోపాద్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## ఊట్కూరి మృతికి మాజీ జడ్పీటిసి బలరామ్ నివాళి

<u>కట్టంగూర్, జూలై 31,ప్రభాతవార్త</u>



మండలకేంద్రంలోని అంబేద్కర్‌నగర్ కాలనీకి చెందిన ఊట్కూరి వెంకటమ్మ మృతి చెందడంతో మాజీ జడ్పీటిసి తరాల బలరామ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంసభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు. నివాళులర్పించిన వారిలో నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ పోగుల నర్సింహ, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ మండల నాయకులు పెద్ది బాలనర్సింహగౌడ్, అంతటి శ్రీను, రెడ్డిపల్లి మనోహర్, పోగుల అంజయ్య, గోగు సైదులు, పేరపాక సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిండి యువత చేయూత

<u>డిండి, జూలై 31 ప్రభాతవార్త</u>



డిండి యువత చేయూత అనే నినాదంతో డిండి గ్రామంలో ఎవరు మరణించిన కుల మత బేధం లేకుండా ప్రతి ఒక్కరికి ఎదో ఒక విదంగా సహకరించాలన్న దృఢ సంకల్పంతో ఈ23 మంది సభ్యులతో ఈ గ్రూప్ ఏర్పడటైన విషయం విదితమే. అందులో భాగంగా వావిళ్ల రాములమ్మ మరణించ టంతో రూ.పదివేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్య క్రమంలో పున్న దినేష్, బాదమోని శ్రీనివాస్ గౌడ్, ఎ.టి.కృష్ణ, జబ్బు శ్రీశైలం, నూకం వెంకటేష్, పున్న లక్ష్మణ్, గుర్రం రాకేష్, అబ్దుల్ ఖయ్యు మ్, కొంపల్లి వేణుగోపాల్, కొత్ర మధు, దుబ్బ రవిగౌస్ ,గుర్రం శేఖర్ ,పులిజాల రమేష్, కటికర్ల లింగమయ్య,మల్లేష్ మునగపాటి శ్రీను,చింతపల్లి నరేష్, బికుమాండ్ల రంగయ్య, నూకం అంజనేయులు, బోల్లే శైలెష్, రమేష్ గోల్డ్, సింగజోగి శివ శంకర్(కరెంట్), మాడిసెట్టి సత్యం పాల్గొన్నారు.

## ప్రజలకు అవసరమైన సేవలను అందించాలి

**నార్కట్‌పల్లి, జులై 31 ప్రభాతవార్త** ఆపదలో ఉన్న ప్రజలకు అవసరమైన సేవలను అందించాలని, వారికి ఏఅవసరం వచ్చినా తాను అండగా ఉంటానని నార్కట్‌పల్లి ఎస్సై క్రాంతి కుమార్ అన్నారు.నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన క్రాంతి కుమార్ కు బుధవారం ఆసరా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ సంస్థ



సభ్యులతో కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సమాజంలో ఆపదలో ఉన్నవారికి సంస్థ ద్వారా అందిస్తున్న సేవలను అభినందించి ఎప్పుడు తన అవసరమయినా సహాయపడతానని అన్నారు.కార్యక్రమంలో సంస్థ సభ్యులు దేశగాని లెనిన్, నాగరాజు, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సమస్యలు పరిష్కరించాలని కమీషనర్‌కు వినతి పత్రం అందజేత

..కౌన్సిలర్ మంచుకొండ కీర్తి సంజయ్

<u>చండూరు,31జూలై,ప్రభాతవార్త:</u>



మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశాన్ని బుధవారం మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 2వ వార్డు కౌన్సిలర్ మంచుకొండ కీర్తి సంజయ్ మాట్లాడుతూ రెండో వార్డులోని సిసి డ్రైనేజి సమస్యలు, కుక్కల బెడద,దోమలు, వీధిలైట్లు, పలు సమస్యలు త్వరగా పరిష్కారం జరిగేలా చూడాలని సమావేశంలో మున్సిపల్ చైర్మన్, కమీషనర్‌కు తెలిపారు. వీధిలైట్లు అక్కడక్కడా లేక వార్డు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. త్వరగా వీధిలైట్లు వెలిగేలా చూడాలని కోరారు. వార్డులోని సమస్యల పరిష్కారం త్వరగా జరిగేలా చేయాలని మున్సిపల్ కమీషనర్‌కు కౌన్సిలర్ మంచుకొండ కీర్తి సంజయ్ వినతి పత్రం అందజేశారు.

## స్వయం ఉపాధితో ఎదగాలి

<u>నార్కట్‌పల్లి, జులై 31 ప్రభాతవార్త</u>



ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే కాదు స్వయంఉపాధితోనూ ఆర్థికంగా ముందుకు ఎదవచ్చని అనేక మార్లు ఎంతో మంది యువత నిరూపించారు. అదే విధంగా ప్రతి ఒక్క తమ కళ, ప్రతిభల ఆధారంగా స్వయం ఉపాధితో ఎదగాలని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సట్టు సత్తయ్య అన్నారు.బుధవారం నార్కట్‌పల్లి బైపాస్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన చాయ్ బకెట్ టీ పాయింట్ ను పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెరిపోతుల భరత్ గౌడ్‌తో కలిసి ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.నాణ్యమైన సేవలందించి ఎదగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో నాయకులు వేముల సత్తయ్య, మాదాసు నరసింహ, సామ కొండల్ రెడ్డి, బోయపల్లి శ్రీనివాస్, చిట్యాల శివ, మాదాసు విజయ్, ఎస్‌కె.శరీఫ్, కొండ సతీష్, కల్లూరి నాగరాజు, గొలుసుల చందు, సురబోయిన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైకు శుభాకాంక్షలు తెలిపిన మాజి సర్పంచ్

<u>నార్కట్‌పల్లి, జులై 31 ప్రభాతవార్త</u>




నార్కట్‌పల్లి మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన దగ్గుల క్రాంతి కుమార్‌ను చెర్వుగట్టు మాజి సర్పంచ్ మల్ల బాలకృష్ణ బుధవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి చిత్రపటాన్ని బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు.శాంతి భ ద్రతలను కాపాడుతూ ప్రజలతో మమేకమే ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఆయన వెంట నాయకులు శంకర్ రెడ్డి, మర్రి నర్సింహ్మా, దయ్యాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

<u>నార్కట్‌పల్లి, జులై 31 ప్రభాతవార్త</u>



నార్కట్‌పల్లి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన క్రాంతి కుమార్ కు మండలంలోని వివిధ గ్రామాల, సంఘాల నాయకుల శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.బుధవారం నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్‌కె.సమ్మద్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఆయనను మర్యాద పూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.మండలంలో శాంత్రి భద్రతల పరిరక్షణ, ప్రజలతో సత్సంబంధాలు ఏర్పాటు చేసుకుని మంచి వాతావరణంను ఏర్పాటు చేయాలని కోరారు.కార్యక్రమంలో పాశం శ్రీనివాస్ రెడ్డి, సట్టు సత్తయ్య, దూదిమెట్ల సత్తయ్య, రాంరెడ్డి, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, వెంకన్న, సుభాష్, కృష్ణారెడ్డి, ఎంఎ.కరీం ఖాన్, ఎండి రహీం అలీ, యూసఫ్, ఫయాజ్, ముజీబ్, సలీం, జావిద్, చాంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.కె.శర్మకు శుభాకాంక్షలు తెలిపిన మాజి జడ్‌పిటిసి

<u>నార్కట్‌పల్లి, జులై 31 ప్రభాతవార్త</u>



ఇటీవలి జరిగిన పార్ల మెంటు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి మాజి మంత్రి స్మృతి ఇరానీని ఓడించి ఎంపిగా గెలిచిన అమెధీ పార్లమెంటు సభ్యులు ఎల్.కె.శర్మను ఏఐసిసి కార్యాలయంలో నార్కట్‌పల్లి మాజి జడ్‌పిటిసి అలుగుబెల్లి రవీందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.

# 2న సాగర్ ఎడమ కాలువకు నీటి విడుదల

### హాజరుకానున్న మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి.

### డిసిపి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్



*నల్లగొండ అర్బన్, జులై 31, ప్రభాతవార్త :*

రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ నెల 2వ తేదీన నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుంచి ఎడమ కాలువకు నీటిని విడుదల చేయడం జరుగుతుందని డిసిపి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ తెలిపారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, క్యాంప్ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ములమోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసర్ రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో సన్న, చిన్న కారు రైతులందరికీ మేలు జరుగుతుందని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షల కనుగుణంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అసలైన తెలంగాణ ఇప్పుడే వచ్చిందని తెలిపారు. సాగర్ ఎడమ కాలువ నీటి విడుదల కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోటిరెడ్డి వెంకటరెడ్డి, ఇరిగేషన్ పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి, స్థానిక శాసనసభ్యుడు జైవీర్ రెడ్డితో పాటు పలువురు శాసనసభ్యులు హాజరవుతారని తెలిపారు. ఎడమ కాలువకు నీటి విడుదల ద్వారా నల్లగొండ, ఖమ్మం జిల్లాలో లక్షలాది ఎకరాలుసేద్యం అవుతాయని, రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో సాగర్ రిజర్వాయర్ నిండితేనే ఎడమ కాలువకు నీరు విడుదల చేసే వారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా సాగర్ రిజర్వాయర్‌లోకి వరద నీరు వచ్చిన వెంటనే నీటిని విడుదల చేయడానికి నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. గత ఎన్నికల ముందు తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన వెంటనే హామీలన్నింటినీ అమలు చేస్తుందని స్పష్టం చేశారు. మొదటి, రెండో విడతల్లో నల్గొండ జిల్లాలో సుమారు రూ. 1100 కోట్లకు పైగా రైతులకు రుణమాఫి జమఅయిందని వెల్లడించారు. ఈ విలేకరుల సమావేశంలో నల్లగొండ మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్ మందడి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాదూరి శ్రీనివాస్ రెడ్డి, కత్తుల కోటి, జూలకొంటి సైదిరెడ్డి, పిల్లి గిరి, కూసుకుంట్ల రాజిరెడ్డి, యరమాద మోహన్‌రెడ్డి, నరేష్, పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి నయనం ప్రధానం

### మాజి మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

### మెగా కంటి వైద్యశిబిరాన్ని ప్రారంభించిన లైన్స్‌క్లబ్ అధ్యక్షులు దోసపాటి గోపాల్



*పెన్‌పహాడ్,31జూలై,ప్రభాతవార్త:*

ప్రతి ఒక్కరికి నయనం ప్రధానమని మాజి మంత్రి,సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు.బధువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తన సతీమని రాంరెడ్డి వరూధిని దేవి జయంతి సందర్భంగా సూర్యాపేట లయన్స్ క్లబ్ సౌజన్యంతో ఏఐసిసి సభ్యులు సర్వోత్తమ్‌రెడ్డి ప్రోత్సాహంతో కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు తూముల సురేష్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా కంటి వైద్యశిభిరాన్ని లైన్స్‌క్లబ్ అధ్యక్షులు,మాజి ఎమ్మెల్యే దోసపాటి గోపాల్‌చేతుల మీదుగా ప్రారంభించగా, ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి మనిషి కంటి పరీక్ష అవసరమని చిన్నవయసులోనే చూపు కోల్పోయేవారు అనేకమంది ఉన్నప్పటికీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇప్పటికీ లక్ష మందికి ఆపరేషన్‌లుచేసిన చరిత్ర ఉందని,ఎంతోమందికి సేవలు అందించడం జరిగిందన్నారు. వారికి ఏవిధంగా కృతజ్ఞతలు తెలపాలో తెలియడం లేదని,ఇప్పటికి 700మంది లైన్స్ క్లబ్‌కి నేత్రదానం చేశారని తెలిపారు.మానవ సేవే మాధవ సేవగా మానవులకు సేవ చేస్తే దేవుడికి చేసినట్లుగా భావిఇంచి ఈ కంటి వైద్యశిభిరానికి తన తనయుడు సర్వోత్తంరెడ్డి సహకరించడం జరిగిందన్నారు.తమ కుటుంబానికి అవినీతికి పాల్పడే అలవాటు లేదని గత 40 ఏళ్ల చరిత్రలో కాంగ్రెస్ పార్టీ అండదండలతో పేదలకోసం సేవ చేశామని తెలిపారు.మండల కేంద్రంలోనే కాకుండా మండలంలోని 27 గ్రామాల్లో కూడా ఈ వైద్య శిభిరాలు నిర్వహించేందుకు తమ సహకారం ఉంటుందన్నారు.నియోజకవర్గంలో భారీ మెగా కంటి వైద్య శిభిరం నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొపునపల వేనారెడ్డి,మాజి మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు, ఎంపిడివో వెంకటేశ్వర్‌రావు, పిహెచ్‌సి డాక్టర్ స్రవంతి, లైన్స్‌క్లబ్ వైస్ ప్రెసిడెంట్ బొమ్మగాని శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పల రాజేంద్రప్రసాద్,ట్రెజరరీ చిలుముల శ్రీనివాస్‌రెడ్డి,నూకల వెంకట్‌రెడ్డి, దేవిరోడ్డి రవీందర్, ఆరే సురేష్‌రెడ్డి,నాయకులు ఆర్తి కేశవులు,బిట్టు వీరయ్య,నారాయణ ప్రవీణ్‌రెడ్డి ,నతాల వెంకట్‌రెడ్డి,గార్లపాటి వెంకట్‌రెడ్డి, సెనగాని రాంబాబు, పేరూరు వెంకటేష్,భూక్య శివనాయక్,షేక్ నజీర్,మేకల మధు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ బ్యాంక్, కార్పోరేట్ శక్తులకు దేశాన్ని తాకట్టు పెడుతున్న బిజెపి ప్రభుత్వం

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 31 ప్రభాతవార్త*

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశాన్ని అప్పులపాలు చేస్తూ ప్రపంచ బ్యాంక్‌కు దేశాన్ని, కార్పోరేట్ శక్తులకు ప్రభుత్వ రంగ సంస్థలను తాకట్టు పెడుతుందని సిపిఐ జిల్లా కార ్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, ఎల్లావుల రాములు లు అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ పార్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలకులు 1947నుండి 2014 వరకు రూ.55 లక్షల కోట్ల అప్పులు చేస్తే 2014 నుంచి 20 24 మద్య కాలంలో పరిపాలన చేసిన బిజెపి ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో రూ.135 లక్షల కోట్లు అప్పులు చేసిందని విమర్శించారు. సమాఖ్య పాలన లో అన్ని రాష్ట్రాలను సమానంగా నిధులు కేటాయించాల్సిన కేంద్ర ప్రభుత్వం తమ పాలిత, మద్దతు తెలిపిన పార్టీల ప్రభుత్వాలకు కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయించి తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేశారని అన్నారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, వ్యవసాయ వ్యతిరేక విధానాలపై పోరాటం కొనసాగిస్తా మని అన్నారు. ఈ సమావేశానికి జక్కుల రమేష్ అధ్యక్షత వహించగా కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, నాయకులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లీశ్వరి, జడ శ్రీనివాస్, దొంతగాని సత్యనారాయణ, కొపో ్రజు సూర్యనారాయణ, యల్లావుల రమేష్, జక్కుల శ్రీను, జడ వెంకన్న, సోమగాని కృష్ణ, ఇ ందిరాల వెంకటేశ్వర్లు, మామిడి వెంకయ ్య, సుందరి పద్మ, చక్రాల స్టాలిన్, యల్లావుల ఉమ తదితరులు పాలొ ్గన్నారు.



# రైతులకు న్యాయంచేయాలి

*నడిగూడెం,జూలై31,ప్రభాతవార్త :*

రూ.2లక్షల రుణమాఫీలో భాగంగా పలువురు రైతులకు రుణమాఫీ వర్తించడం లేదని, మండలబీజేపీ అధ్యక్షుడు దున్న సతష్ అన్నారు. పలు సాంకేతిక కారణాలతో రుణమాఫీ జరగడం లేదన్నారు. అధికారులు అర్హుల జాబితాలను రూపొందించి సిద్ధం చేశారు. బ్యాంకులకు పంపడంతో సాంకేతిక కారణాలతో రుణమాఫీ సొమ్ము రైతుల ఖాతాలోజమ కావడం లేదని అన్నారు. రేషన్‌కార్డు మెలిక పెట్టడంతో మాఫీ కావడం లేదని అధికారులు అంటున్నారని రైతులు వాపోతున్నారు. మొదటి విడతలో రుణమాఫీ జరగకపోవడంతో రెండవ విడతలో పెరుగుతుందని సమాధానం ఇస్తూ అధికారులు దాటవేస్తున్నారని అన్నారు. దీంతో రైతులు బ్యాంకులు, వ్యవసాయ శాఖ అధికారుల చుట్టూ తిరగల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. సాంకతిక సమస్యలను తొలగించి అర్హులైన రైతులకు రుణమాఫీ వర్తించేలా చర్యలు తీసుకోవాలని సతీష్ కోరారు.

# తిరుమలగిరిలో బస్ డిపో నిర్మాణం చేపట్టాలి

### రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు తీర్మానం

*తిరుమలగిరి ప్రభాతవార్త:*



తిరుమలగిరిలో బస్ డిపో నిర్మాణం తక్షణమే చేపట్టాలని బుధవారం తిరుమలగిరిలో అఖిలపక్ష కమిటీ రౌండ్ టేబుల్ సమావేశం వక్తలు తీర్మానం చేయడం జరిగింది. బుధవారం గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో అన్ని పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, వ్యాపారస్తులు పాల్గొని ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. అనంతరం కడెం లింగయ్య, హాజరైన వక్తలు మాట్లాడుతూ.. తిరుమలగిరి మండల పరిసర ప్రాంత ప్రజలు, స్థానిక ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ అధికారులు ఇక్కడున్న ఆర్టీసీకి ఆదాయానికి వెసులుబాటుకు తిరుమలగిరి ప్రాంతం అనుకూలమైన వాతావరణంలో ఉన్నది, అందుకుని ఈ ప్రాంత ప్రజల కోరిక మేరకు తిరుమలగిరిలో బస్సు డిపో ఏర్పాటు చేయాలని, ఇది ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారని వారు తెలిపారు. దీన్ని స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు దయచేసి తిరుమలగిరికి డిపో నిర్మాణం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి ఒప్పించవలసిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యేపై ఉన్నదని వారు తెలిపారు. తిరుమలగిరి పరిసర ప్రాంత ప్రజలంతా ఆదివారం 4వ తేదీన తిరుమలగిరి జెడ్పిహెచ్ఎస్ స్కూల్ నందు బస్టాండ్ నిర్మాణంపై ఈ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. అఖిలపక్ష జేఏసీ కమిటీ ఎన్నిక ఉంటుందని, కావున ప్రజలందరూ మమేకమై బస్ డిపో నిర్మాణం కోసం ఆదివారం జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని వారు తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మూల అశోక్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కందుకూరి సోమయ్య, వేల్పుల లింగయ్య యాదవ్, కందుకూరి ప్రవీణ్, కొండ సోమయ్య, మూల రవీందర్ రెడ్డి, దీన్ దయాల్, నలుగురి రమేష్, పోరెల్ల లక్ష్మయ్య, అనంతుల శ్రీనివాస్, కట్కూరి ఉపేందర్, సత్యనారాయణ రెడ్డి, పయ్యావుల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత

*వలిగొండ ప్రభాతవార్త:*



మండలంలోని మాందాపురం గ్రామానికి చెందిన పాలు శివ శంకరయ్యకు రూ.12వేలు, ఉండాడీ కృష్ణమ్మకు రూ.25వేల చెక్కులు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు కాగా బుధవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పలుసం నవీన్ బాధితులకు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సోలిపురం సాగర్ రెడ్డి, ఉపసర్పంచ్ పుసంగి స్వామి, యూత్ అధ్యక్షులు శివ, సీనియర్ నాయకులు అంజయ్య, కుసంగి రాములు, వెంకటరెడ్డి, పల్లెపు చంద్రయ్య, అంజయ్య పాల్గొన్నారు.

# ఏ రంగంలోనైనా కష్టపడి పనిచేస్తే మంచి ఫలితం దక్కుతుంది





-జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి నల్గొండ జూలై 31:

ఏ రంగంలోనైనా కష్టపడి పనిచేస్తే మంచి ఫలితం దక్కుతుందని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని జిల్లా పారిశ్రామిక శిక్షణ సంస్థ ఆవరణలో నిర్మాణంలో ఉన్న నైపుణ్యాల అభివృద్ధి కేంద్రం, అడ్వాన్స్డ్ టెక్నాలజీ కేంద్రాలు(ఏటీసీ) పనులను తనిఖీ చేశారు. ప్రభుత్వ బాలుర, బాలికల పారిశ్రామిక శిక్షణ సంస్థలను సందర్శించడమే కాకుండా వివిధ వృత్తులలో శిక్షణ పొందుతున్న అభ్యర్థుల తరగతి గదులను వెళ్లి వారితో ముఖాముఖి మాట్లాడారు. అంతేగాక నూతనంగా ఐటీఐలలో చేరిన అభ్యర్థులతో సైతం జిల్లా కలెక్టర్ మాట్లాడారు. కంప్యూటర్ ఆపరేటర్, ప్రోగ్రాం అసిస్టెంట్, ఎలక్ట్రిషన్ వర్క్ షాప్ తదితర తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. ఎక్కడి నుండి వచ్చారని, ఏం చదివారని, ఏ ట్రేడ్ లో శిక్షణ పొందుతున్నారని, ఐటీఐలో చేరడం వల్ల ఉపాధి కలుగుతుందని ఎలా తెలిసిందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాలుర బాలికల ఐటీఐ ప్రిన్సిపాల్లు, లెక్చరర్లతో మాట్లాడుతూ.. సిబ్బంది, ఉద్యోగులందరూ ప్రోటోకాల్ ప్రకారం విధులకు హాజరు కావాలని, ఎవరు గైర్హాజరు కావద్దని అన్నారు. డిసెంబర్లోపు నిర్మాణంలో ఉన్న అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాలను పూర్తి చేసి అప్పగించాల్సిందిగా ఆయన కోరారు. ఆయన వెంట టీఎస్ఐఐసీ జోనల్ మేనేజర్ సంతోష్ కుమార్, మేనేజర్ నాగరాజు, ప్రిన్సిపాల్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కు అలవాటుపడొద్దు : సిఐ సురేష్

డిండి, జూలై 31,ప్రభాతవార్త





డ్రగ్స్‌కు అలవాటుపడి యువత జీవితాలను చిత్తు చేసుకోవద్దని డిండి సర్కిల్ సిఐ సురేష్ అన్నారు. నల్గొండ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ఆదేశాల మేరకు డిండి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో మిషన్ పరివర్తన కార్యక్రమాన్ని డిండి సర్కిల్ సిఐ సురేష్, ఎస్ఐ రాజు పరివర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల ప్రలోభానికి గురై బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని విద్యార్థులు యువతకు సూచించారు. డ్రగ్స్ ప్రమాదకరమన్నారు. వాటికి అలవాటు పడి విద్యార్థులు చదువు మానేసి సర్వసం కోల్పోతున్నారని డ్రగ్స్ మహమ్మారిని పారద్రోలేందుకు విద్యార్థులు యువత ముందుకు రావాలన్నారు. స్కూల్లో విద్యార్థినిలు వేధింపులకు గురైతే నిర్భయంగా 100 ను సంప్రదిస్తే సమస్య నుండి బయటపడవచ్చు అని సిఐ పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల నడవడిక ప్రవర్తన పై శ్రద్ధ చూపాలని వారు మత్తుకు బానిసలు కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా మండల పరిధిలో ఎవరైనా గంజాయి తీసుకున్నట్లు మా దృష్టికి వస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు. కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ నవీన్ ఆశయాలను కొనసాగిస్తాం

డిండి, జూలై 31,ప్రభాతవార్త



అఖిల భారత యువజన సమాఖ్య డిండి మండల కార్యదర్శి గోనకొల్ గ్రామ వాసి కామేపల్లి నవీన్ అనారోగ్యం కారణంగా మృతి చెందడం బాధాకరమని నవీన్ మృతి కుటుంబానికి, పార్టీకి తీరని లోటని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం గోనకొల్ గ్రామంలో నిర్వహించిన కామేపల్లి నవీన్ సంతాప సభకు హాజరైన నర్సింహారెడ్డి నవీన్ చిత్రపటానికి నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నర్సింహారెడ్డి మాట్లాడుతూ చిన్నతనం నుండే పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని విద్యార్థి, యువజన సంఘాల్లో క్రియాశీలకంగా పనిచేసిన నవీన్ మృతి ఉద్యమానికి కుటుంబానికి తీరనిలోటని ఈసందర్భంగా నవీన్ కుటుంబాన్ని పార్టీ ఆదుకుంటుందని తెలిపారు. సంతాపసభలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకట రమణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు తూనీ బుచ్చిరెడ్డి, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు ఎండీ.మైనొద్దీన్,సీపీఐ సికింద్రాబాద్ కార్యదర్శి కామేపల్లి శ్రీనివాస్, డిండి మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్,ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, ఎనమల్ల నవీన్,వలమల్ల ఆంజనేయులు,మందారి వెంకటయ్య, వంకేశ్వరం చక్రి, శ్రీను,ఎలిమినేటి హుస్సేన్,సురిగి వినయ్‌కుమార్,నూనె పర్వతాలు, కామేపల్లి ప్రేమయ్య,నూనె జనార్దన్,వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మూసీ ప్రాజెక్టు సమాచారం

కేతేపల్లి, జులై 31, ప్రభాతవార్త:



ఉమ్మడి నల్లగొండ లో నాగార్జునసాగర్ తర్వాత రెండవ పెద్దదైన మూసీ ప్రాజెక్టు వివరాలు బుధవారం సాయంత్రం వరకు ఈ విధంగా ఉన్నాయి. మూసీ ప్రాజెక్టు వాటర్ లెవల్ 645 ఫీట్లు కాగా 642.40 ఫీట్లు నీరు నిల్వ ఉన్నది. రిజర్వాయర్ నీటి నిల్వ సామర్థ్యం 4.46 టియంసిలు కాగా ప్రస్తుతం 3.79 టియంసిల నీరు వచ్చి చేరింది. కుడి, ఎడమ కాలువల ద్వారా 541.37 క్యూసెక్కు నీరు విడుదల అవుతుండగా ఇన్‌ఫ్లో 541.37 క్యూసెక్కులుగా వున్నదని ప్రాజెక్టు ఏఈ ఉదయ్ కుమార్ తెలిపారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం

...మండల అధ్యక్షుడు కోరిమి ఓంకారం

చండూరు రూరల్,31జూలై,ప్రభాతవార్త:

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో చండూరు మండలంలో గల అన్ని గ్రామాలలోని 63 కుటుంబాలకు రూ.20,14,500 ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు అయిన చెక్కులను బుధవారం మండల కాంగ్రెస్ పాఠశర్త అధ్యక్షుడు కోరిమి ఓంకారం ఆధ్వర్యంలో చండూరు లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ నియోజక వర్గ సమస్యలపై రాజగోపాల్‌రెడ్డికి పూర్తి అవగాహన ఉందన్నారు. సంబందిత అధికారుల ద్వారా నియోజకవర్గంలో కవాల్సిన పనులపై అంచనాలు తయారు చేయించి ప్రణాళికాబద్ధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని, రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా చేయడానికి అహర్నిషలు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ఎండి ఖుజా ఉద్దీన్,పల్లె వెంకన్నగౌడ్, జిల్లా నాయకులు,పోల వెంకట్‌రెడ్డి, కావలి ఆంజనేయులు, మాజీ సర్పంచ్ సాపిడి రాములు, చొప్పరి వెంకన్న, గాదె సత్తయ్య, పి.యాదయ్య, మాజీ ఎంపిటిసి ఇరిగి రాజు,బి.యాదయ్య, నాతాల విష్ణు,కదారి లక్ష్మణ్, మాజీ ఉప సర్పంచ్ గంట తులశయ్య,వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



# కొయ్యలగూడెంలోని శ్రీశ్రీశ్రీ కృష్ణా గీతా మందిర నూతన కార్యవర్గం

చౌటుప్పల్, జూలై 31 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెంలోని శ్రీశ్రీశ్రీ కృష్ణా గీతా మందిరం కార్యవర్గ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా గడ్డం యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా ఉపాధ్యక్షులుగా జెల్లా శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా పొత్తబత్తిని పురుషోత్తం, సహాయ కార్యదర్శిగా అల్మాసిపేట రామకృష్ణ, కోశాధికారిగా మాచర్ల సుదర్శన్, కార్యవర్గ సభ్యులుగా దొంత బాలనర్సింహా, వనం కృష్ణ, పర్వతాలు, శ్రీనివాస్‌రెడ్డి, పిల్లలమర్రి మురళి, జెల్లా సత్యనారాయణ, దేవులపల్లి లక్ష్మణ్‌మూర్తి, పెండెం శివకుమార్, జెల్లా రాఘవేంద్రలు ఎన్నికయ్యారు. సమావేశంలో గౌరవ అధ్యక్షులు వర్కాల సత్యనారాయణ, బోగ మాదవులు, మాజీ అధ్యక్షులు పొట్టబత్తిని బాలరత్నం, కుడికాల నాగరాజు, మాజీ సర్పంచులు మాచర్ల కృష్ణ, గడ్డం నర్సింహా, గడ్డం జయశంకర్, కొలను మధు, గుర్రం దయాకర్, వర్కాల సూర్యనారాయణ, ఎర్రగుంట వెంకటేశం, మాచర్ల సంతోష్ తదితరులున్నారు.

# లయన్స్‌క్లబ్ వారిచే బ్యాగుల పంపిణీ

కట్టంగూర్,జూలై 31,ప్రభాతవార్త

స్థానిక కట్టంగూరు ప్రాథమిక పాఠశాలలో లైన్స్ క్లబ్ నల్గొండ డైమాండ్ వారిచే విద్యార్థులకు ఉచితంగా బ్యాగులను పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ నల్గొండ డైమాండ్ రీజినల్ చైర్మన్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులందరూ మంచిగా చదువుకొని క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. అదేవిధంగా సంస్థ జోనల్ చైర్మన్ పాపిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు మా లైన్స్ క్లబ్ తరపున ఎలాంటి సహకారం చేయడానికైనా మేము సిద్ధంగా ఉన్నామంటూ తెలియజేస్తూ అందరూ మంచిగా చదువుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ నల్గొండ డైమాండ్ అధ్యక్షులు అశోక్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ బీరం మోహన్‌రెడ్డి, సీనియర్ మెంబర్ పర్నె చంద్రారెడ్డి, మాజీ అధ్యక్షులు శ్రీనివాస్, కట్టంగూరు మండల ఎంఎన్ఓ శ్రీ అంబటి అంజయ్య., పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ చందపాక నరేష్ ఉపాధ్యాయులు నాగేశ్వరావు,నీలిమ గారు విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ హాస్టల్‌లు మెనూ పాటించాలి

మిర్యాలగూడ, జూలై 31 (ప్రభాతవార్త)

అన్ని సంక్షేమ హాస్టళ్లలో మెనూ అమలు చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్‌లో ఉన్న బిసి వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడి మెనూ పరిశీలించారు. పోషకాలు, నాణ్యతతో కూడినఆహార పదార్థాలను అందించాలని ప్రిన్సిపల్ ఉమాదేవిని ఆదేశించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. రాజకీయలకన్నాసామాజిక సేవా కార్యకర్తగా కొనసాగడమే తనకిష్టమని బిఎల్ఆర్ పేర్కొన్నారు. అనంతరం నాసిరకం కూరగాయలు సప్లయ్ చేస్తున్న కాంట్రాక్టర్‌పై ఎమ్మెల్యే



ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ బాలాజీనాయక్, పిడి ఇందిరారెడ్డి, అధ్యాపకులు నాగలక్ష్మి, ఎటిపి సరిత,పిడి ఇందిరారెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ బొమ్మనబోయిన సరిత తదితరులు పాల్గొన్నారు.

## హలో మాల-ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### -జేఎసి చైర్మన్ జి.చెన్నయ్య

మిర్యాలగూడ, జూలై 31 (ప్రభాతవార్త)

ఈనెల 8,9, 10తేదీల్లో హలో మాల-ఛలో ఢిల్లీ మాల మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు, మాల ప్రజా సంఘాల జేఏసి చైర్మన్ జి.చెన్నయ్య అన్నారు. బుధవారం స్థానిక అమరవీరుల స్థూపం వద్ద మాల మహానాడు జిల్లా అధ్యక్షులు లకుమాల మధుబాబు అధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హలో మాల ఛలో ఢిల్లీ వర్గీకరణ వ్యతిరేక మహా ధర్నా కార్యక్రమానికి నల్లగొండ జిల్లా నుండి మాల, మాల



అనుబంధ కులాల సోదర సోదరీమణులందరూఅధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల ప్రజాసంఘాల జేఏసి వైస్ చైర్మన్ రమేష్, సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు పిట్టల భాగ్యమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్వెంకటేశ్వర్లు, లకుమాల లింగయ్య, రొయ్య కిరణ్, సామ కోటయ్య, పవన్‌కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

మఠంపల్లి జూలై 31 (ప్రభాతవార్త)

ప్రభుత్వం ఎన్నికల ముందు గిరిజనులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాంనాయక్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో తెలంగాణ గిరిజన సంఘం సూర్యాపేట జిల్లా మహాసభలు ఎం.బాలునాయక్ అధ్యక్షతన ప్రారంభమయా య్యి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములన్నింటికి హక్కు పత్రాలు ఇస్తామని హామీలిచ్చి అధికారంలోకి 8 నెలలు గడుస్తున్నా హక్కు పత్రాలు ఇవ్వలేదని మఠంపల్లి మండలంలో గిరిజనులకు ఇచ్చిన అటవీ, రెవిన్యూ భూములను సిమెంట్ పరిశ్రమల వారు బలవంతంగా ఆక్రమించుకుంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని గిరిజనులకు ఆ భూములపై హక్కులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పోడు సాగుదారులపై అటవీ అధికారులు దాడులు, అక్రమ కేసులు పెడుతూ గిరిజనులకు వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. చేవెళ్లలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో భాగంగా గిరిజనులకు 15 వాగ్దానాలు ఇవ్వడం జరిగిందని, ఇప్పటి వరకు ఒక్క వాగ్దానం కూడా అమలు చేయలేదన్నారు. ప్రతి తండ, గూడెంకు రూ.25 లక్షలు ప్రత్యేక నిధులు ఇస్తామని చెప్పి బడ్జెట్‌లో ఒక్క




రూపాయి కూడా కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో మైదాన ప్రాంతంలో ఐటిడిఏలను ఏర్పాటు చేస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని తక్షణమే అమలు చేయాలని కోరారు. ఇచ్చిన హామీ లను వెంటనే అమలు చేసి వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూక్య వీరభద్రం, సహాయ కార్యదర్శి ఎం.రవి నాయక్, భూక్యా పాండునాయక్, వెంకటేశ్వర్లు, బానోతు రాజు, స్వామినాయక్, బాణోతు వినోద్, సుమన్, గోపి, ప్రజా సంఘాల నాయకులు పల్లె వెంకటరెడ్డి, వట్టెపు సైదులు, శీలం శ్రీను, హుసేన్, జగన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సూపరింటెండెంట్ ప్రవీణ్‌కుమార్‌కు అభినందన

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 31 (ప్రభాతవార్త)



హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలోని 100 పడకల ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను బుధవారం డిసిసి మాజీ ఉపాధ్యక్షులు ఎస్‌కె.మన్సూర్ అలీ కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆస్పత్రికి సుదూర ప్రాంతాలనుంచి వైద్యం కోసం వచ్చే గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో ఆస్పత్రికి స్కానింగ్ మిషన్‌తోపాటు ఇతర సదుపాయాలు కల్పించడం జరిగిందని అన్నారు. వైద్య సిబ్బంది గ్రామీణ ప్రాంత ప్రజలతో మమేకమై చికిత్స అందించేలా చూడాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ సోఫియా, షేక్ మెహరాజ్ సుల్తానా

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి జూలై 31 (ప్రభాతవార్త)



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణాచార్యులు, లక్ష్మీనర్సింహామూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మిర్యాలగూడ వార్త

## శ్రీగణపతిస్వామివారి సన్నిధిన సహస్రనామ అర్చనలు

మేళ్లచెరువు జూలై 31 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీఅరకల గణపతిస్వామి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో, సువర్ణ కాలనీలో వేంచేసియున్న శ్రీవిఘ్నేశ్వరస్వామి ఆలయంలో బుధవారం సందర్భంగా గణపతి సహస్రనామ అర్చనలు, పారాయణములు, అభిషేకములు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, భానుకిరణ్‌శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుం జయశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మువ్వన్నెల రెపరెపలతో ఐక్యత

మిర్యాలగూడ, జూలై 31 (ప్రభాతవార్త)



జాతీయ జెండా రెపరెపలు ప్రతి ఒక్కరిలో దేశ సమగ్రత, ఐక్యతను చాటే స్ఫూర్తిని నింపుతాయని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)అన్నారు. బుధవారం పట్టణంలోని ఎన్ఎస్‌పి క్యాంపు మైదాన ప్రాంగణంలో నిర్మిస్తున్న 100 అడుగుల జాతీయజెండా స్థూప నిర్మాణ పనులను ఆయన పరిశీలించిమాట్లాడుతూ నేను నా మిర్యాలగూడ ఐక్యతకు ప్రతీకగా నిర్మిస్తున్న స్థూపాన్ని ఆగస్టు 15వ తేది వరకు పూర్తి చేయాలని, అదే రోజు 100 అడుగల జాతీయ జెండా ఆవిష్కరణ చేపట్టనున్నట్లు తెలిపారు.

## అంజిబాబు కుటుంబానికి చేయూత

మిర్యాలగూడ, జూలై 31 (ప్రభాతవార్త)



మిర్యాలగూడ పట్టణ సమీపంలోని నందిపాడ్‌కు చెందిన అంగరాజు అంజిబాబు(పెయింటర్) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా అతని కుటుంబానికి పెయింటింగ్ సిఐటియు యూనియన్ అధ్వర్యంలో బుధవారం 6వేల నగదు, బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బీకార్ మల్లేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్మికుడు సంక్షేమ బోర్డు గుర్తింపు కార్డు పొంది ఉండాలన్నారు. అప్పుడే సంక్షేమశాఖ ద్వారా అందే పథకాలు అందుతాయన్నారు. ఆయన వెంటసిఐటియా జిల్లా సహాయకార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, బిఎంనాయుడు, మంద రాజు, పాశం గోవర్ధన్‌రెడ్డి, సైదులునాయక్, హలీంబాయ్‌లున్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజం



**మోతె,31జూలై,ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వ సాధారణమని మాజి జెడ్పీటిసి సభ్యుడు పుల్లారావు అన్నారు.బుధవారం మండలంలో స్వస్తిక్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఈ మండలంలో మీరు అందించిన సేవలు వేరే మండలాల్లో అలాగే ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరారు.వివిద ఉన్నత స్థానాలలో రాణించాలని కోరు కుంటు న్నానన్నారు.మోతె ఇన్చార్జ్ ఎంపిడివోగా సేవలు అందించిన హరిసింగ్ నాయక్ ఎంపివోగా నేరేడుచర్ల మండలానికి, సూపరిండెంట్ వెంకటాచారి,జూనియర్ అసిస్టెంట్ శోభ ఆత్మకూర్ ఎస్ మండలానికి ,ఐదుగురు పంచాయతీ కార్యదర్శులు వివిద మండలాలకు బదిలీపై వెళ్లారు.అనంతరం వారిని శాలువాలు,పూలమాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం ఇంచార్జ్ ఎంపిడివో హరిసింగ్ మాట్లాడుతూ ఈ మండలానికి సేవలు అందించడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సంఘమిత్ర,కార్యదర్శుల మండల అధ్యక్షుడు సురేష్,ఏవో అరుణ,ఏపివో నగేష్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నరసింహారావు,సామ చిన్న వెంకట్‌రెడ్డి,యుగందర్‌రెడ్డి, వెంకన్న,భాస్కర్ ,గుండాల గంగులు, గాంధీ,పంచాయతీ కార్యదర్శులు , పారిశుధ్య కార్మికులు, మండల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట వార్త

## గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఘన సన్మానం

**పెన్‌పహాడ్,31జూలై,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని ధర్మపురం గ్రామంలో పది సంవత్సరాలు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించి బుధవారం బదిలీపై ఎస్ ఆత్మకూరు మండలం పాతర్ల పహాడ్ వెళుతున్న కార్యదర్శి సతీష్‌ను గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ నెమ్మాది నగేష్,మాజి ఉప సర్పంచ్ సత్యనారాయణ,ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు,అంజయ్య గ్రామ సిబ్బంది శ్యామ్,లక్ష్మయ్య, గురువయ్య,తాడూరి లింగయ్య,రాధాకృష్ణ,శ్రీను,చారి,నర్సి రెడ్డి,కనకమ్మ, మహేశ్వరి,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయురాలి అక్రమ సస్పెన్షన్ రద్దు చేయాలి



**మోతె,31జూలై,ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా కల్లూరు మండలం, పేరుపంచ హైస్కూల్ ఆంగ్ల ఉపాధ్యాయురాలు డి.శిరీషపై విధించిన అక్రమ సస్పెన్షన్ రద్దు చేసి వెంటనే విధుల్లోకి తీసుకోవాలని టిఎస్ యుటిఎఫ్ ,డిటిఎఫ్ మండల నాయకులు బుధవారం మండల కేంద్రంలో డిమాండ్ చేశారు. విద్యార్థులు క్రమశిక్షణారాహిత్యంగా పాఠశాలకు వస్తున్నారని, పెరిగిన వికృతాకారాల జుట్టు,రకరకాల వేషధారణతో పాఠశాలకు హాజరవుతున్నారని,అనేకసార్లు విద్యార్థులను హెచ్చరించి,తల్లిదండ్రులకు తెలియజేసినప్పటికీ మార్పు లేని పరిస్థితుల్లో గత్యంతరం లేక క్రమశిక్షణలో భాగంగా జుట్టు కత్తిరించే ప్రయత్నం చేశారని,దానిని ఆసరాగా చేసుకుని అధికారులు ఉపాధ్యాయురాలిని సస్పెండ్ చేయడం వల్ల పిల్లల క్రమశిక్షణ,విద్యాభివృద్ధిని కోరుకునే ఉపాధ్యాయుల మనోస్థైర్యాన్ని దెబ్బతీయండంతోపాటు క్రమశిక్షణ లేని విద్యార్థులకు ఊతం ఇచ్చినట్లు అవుతుందన్నారు.శిరీష 23 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తిలో అనేక సేవలు అందించారని,ఇంగ్లీష్ డిఆర్‌పిగా విశిష్ట సేవలు అందించి విద్యారంగానికి జిల్లా ,రాష్ట్ర స్థాయిలో ఎనలేని కృషి చేశారని తెలిపారు.డిఈవో ఎటువంటి ఎక్వైరీ చేయకుండా ,ఎవరు ఫిర్యాదు చేయకున్నా సస్పెన్స్ విధించడాన్ని సంఘాలు ఖండిస్తున్నాయన్నారు.ఏదైనా పొరపాటు జరిగితే ముందుగా షోకాజ్ నోటీసు ఇచ్చి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు డి.లాలు,డిటిఎఫ్ జిల్లా నాయకులు సింహాద్రి,టిజి యుఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భగ్గులాల్,టిఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి డి.నరేందర్, మండల నాయకులు వెంకన్న, లక్ష్మి కాంతమ్మ, అనురాధ,సరస్వతి, ప్రసాద్,శ్రీనివాస్, ఉస్మాన్,ఎ రమేష్,నా గయ్య,వీం య్య,ఉపేందర్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ పౌర హక్కులను కాపాడాలి

## ఆర్ఐ రంజిత్‌రెడ్డి

**పెన్‌పహాడ్,31జూలై,ప్రభాతవార్త:**



ప్రతి ఒక్కరూ పౌర హక్కులను కాపాడాలని మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రంజిత్‌రెడ్డి అన్నారు. బుదవారం పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ అంటరానితనాన్ని నిర్మూలించాలని,కుల మత వర్గ బేదం లేకుండా అందరూ కలిసిమెలసి ఐక్యతగా జీవించాలని,పౌర హక్కులను పరిరక్షించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సి సబ్ సెంటర్‌ను సందర్శించిన కేంద్ర ప్రభుత్వ అధికారులు

**తుర్కపల్లి ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల గ్రామస్థాయిలో అమలు తీరుపై అధ్యయనంలో భాగంగా గురువారం తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామంలోని పీహెచ్సీ సబ్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో వైద్య సేవుల ఏ విధంగా అందుతున్నాయని పరిశీలించారు. 102, 108, బాలింతలకు సేవలు, పల్లె దావకాన డాక్టర్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు చేస్తున్న పనితీరును పరిశీలించారు. పలు కిరాడ్డలను పరిశీలించి పని తీరులో సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, పిహెచ్‌సీ డాక్టర్ స్వప్న, పల్లె దావకాణ డాక్టర్ రాహుల్ కుమార్ గౌడ్, సిహెచ్‌ఓ రాజయ్య, పిహెచ్ఎన్ బిస్మిల్లాబి, ఏఎన్ఎం కరీంబి, పంచాయతీ కార్యదర్శులు మనీ ప్రసాద్, సురేష్, కొండయ్య, ఆశా వర్కర్లు మంజుల, విజయ తదితరులు పాల్గొన్నారు.



## త్రిఫ్ట్ పథకం నిధులు విడుదల పట్ల గాడిపల్లి కృతజ్ఞతలు

**రాజాపేట ప్రభాతవార్త:**



చేనేత, పవర్లూమ్ కార్మికులకు త్రిఫ్ట్ పథకం స్కీంకు సంబంధించిన ప్రభుత్వం వాటా ఆరు నెలల నిధులు బుధవారం రిలీజ్ చేయగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏన ుముల రేవంత్ రెడ్డికి, సహకరించిన చేనేత వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వ రరావుకి, స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యకి, చేనేత పవర్లూమ్ కార్మికుల సమస్యలను అసెంబ్లీలో మాట్లాడి సమస్యలకు పరిష్కారం చూపిన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంలకు రఘునాధపురం గ్రామ మాజీ సర్పంచ్ యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గాడి పెల్లి శ్రవణ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి యువజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సామల భాస్కర్‌లు బుధవారం ధన్యవాదాలు తెలిపారు.

## ఆబ్కారి కానిస్టేబుల్ మృతి పట్ల బేగంపేట గౌడ సంఘం సంతాపం

**రాజాపేట ప్రభాతవార్త:** ఆబ్కారి కానిస్టేబుల్ ఉప్పలయ్య గౌడ్ ఇటీవల మృతి చెందగా బేగంపేట గౌడ సంఘం ఆధ్వర్యంలో సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన గౌడ కులస్తులకు, సొసైటీకి చేసిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు.

## నూతన పంచాయతీ కార్యదర్శి మౌనికకు సన్మానం

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండలం సోమరం గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి మహ్మద్ నజిరుద్దీన్ సాముకుంట గ్రామానికి బదిలీపై వెళ్లగా ఆ స్థానంలో మల్లగూడెం గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న మౌనిక సోమవారం గ్రామపంచాయతీ కార్యదర్శిగా బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు మౌనికకు చిరు సత్కారం చేసి, స్వాగతం పలికారు. అనంతరం బదిలీపై వెళ్తున్న నజిరుద్దీన్‌కకు వీడ్కోలు పలుకుతూ శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మక్కపల్లి కార్యదర్శి స్వర్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ బొమ్మ కంటి మణెమ్మ, కరోబార్ మార్క బాల్ రాజు, సిబ్బంది న్యలపోగుల సిద్ధులు, జంగ బాలయ్య, జంగ యాదగిరి, జంగ నరేష్, శారద, లక్ష్మి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

## -తహసిల్దార్ శాంతి లాల్



*మోటకొండూర్ ప్రభాతవార్త:*

మోటకొండూర్ పౌర సమాజం రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులు, చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని మండల తహసిల్దార్ శాంతిలాల్ అన్నారు. మండల పరిధిలోని కాటపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన పౌర హక్కుల దినం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. ఈ సమావేశం చాలా ముఖ్యమైనదని, గ్రామాల్లో దళితుల పట్ల వివక్ష, అసమానతలు, కులంపేరుతో దూషణలు కొనసాగుతున్నట్లాయితే దానిని రూపు మాపుటకు చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. అందుకోసమే ప్రతీనెల ఒక గ్రామంలో దళిత ఆవాసాల్లో ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. అనంతరం ఎస్ఐ పాండు మాట్లాడుతూ.. పౌర హక్కుల దినం కార్యక్రమం ద్వారా గ్రామాలకే అధికారులు వచ్చి షెడ్యూల్ కులాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడం వల్ల సమావేశాల్లో వచ్చిన ఫిర్యాదులను సత్వర పరిష్కారానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలు విషయాలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు తహసిల్దార్ స్పందిస్తూ వెంటనే ఆర్ని త్వరగా విచారణ చేయమని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సాంఘీక సంక్షేమ శాఖ వార్డెన్ ఆనంద్, వైద్యశాఖ సిబ్బంది, విద్యుత్తు సిబ్బందితో పాటు ఆర్ఐ రామారావు, సెక్రెటరీ మల్లేష్, దళిత ప్రజలు పాల్గొన్నారు.

# కోర్టు ఆవరణలో ఇస్మాయిల్ స్మారకార్థం రక్తదానం శిబిరం

## రక్తదానం ప్రాణదానంతో సమానం



*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు, భువనగిరి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్ ప్రథమ వర్ధంతి సందర్భంగా బుధవారం భువనగిరి కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని జూనియర్ సివిల్ జడ్జ్ నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు బబ్బురి హరినాథన గౌడ్, ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డిలు మాట్లాడుతూ.. రక్తదానం చేసినట్టే అని, ఆపదలో ఉన్నవారికి, తల సేమియా బాధితులకు ప్రాణం పోసేటువంటి రక్తదాన శిబిరానికి వచ్చి రక్తదానం చేసిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టడం అంటే ఇస్మాయిల్ ఆశయాలను ముందుకు తీసుకుపోవడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాఉదలు వంచ దామోదర్ రెడ్డి, గోరుపల్లి శ్రీనివాస్ రెడ్డి, పైల్ల లింగారెడ్డి, శ్రీకాంత్, వారాల నర్సి రెడ్డి, ఐలు జిల్లా ఉపాధ్యక్షులు కుక్కదువు సోమయ్య, ఐలు జిల్లా సహాయ కార్యదర్శి బోల్లపల్లి కుమార్, చింతల రాజశేఖర్ రెడ్డి, కోశాధికారి బొడ్డు కిషన్ సురకంటి జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టకు ఎన్ని నిధులు కేటాయించారో బీర్ల అయిలయ్య సమాధానం చెప్పాలి



*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

బుధవారం బీఆర్ఎస్ పార్టీ యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాదగిరిగుట్టకు ఎన్ని నిధులు కేటాయించారో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమాధానం చెప్పాలన్నారు. కనీసం ఎక్క పైసా కేటాయింపులో కాంగ్రెస్ పార్టీ విఫలమైందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రూ.20కోట్లు నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తే కనీసం ఒక్క రూపాయి కూడా కేటాయించకపోగా, ఏమీ అభివృద్ధి జరుగలేదని అసెంబ్లీలో మాట్లాడడం సరైంది కాదని హితవుపలికారు. త్వరలో అఖిలపక్షం నాయకులతో పట్టణంలో ధర్నా చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. ఒక్కప్పుడు దేవస్థాన ఉద్యోగులను బదిలీ చేయాలని చెప్పిన ఎమ్మెల్యే బీర్ల ఇప్పుడు మాట మార్చి వారిని గుట్టపైన కొనసాగించాలని కోరడంపై అంతర్యమేంటో చెప్పాలన్నారు. ఉద్యోగుల బదిలీ ఆపేందుకు ఎమ్మెల్యే రూ.2కోట్లు దండుకున్నారని నియోజకవర్గ ప్రజలు కోడై కూస్తున్నారన్నారు. 8 నెలల్లోనే బీర్ల ఐలయ్య లంచగొండి ఎమ్మెల్యేగా పేరు సంపాదించుకున్నారని విమర్శించారు. ఇంత తక్కువ కాలంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏకైక ఎమ్మెల్యేగా బీర్ల ఐలయ్య చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. స్వామీ వారితో రాజకీయాలు చేస్తున్న బీర్ల ఐలయ్య పతనం ఖాయమని, స్వామి వారి సొమ్మును తిన్న ఏ ఒక్కరూ రాకీయ మనుగడ సాగించిన దాఖలాలు లేవన్నారు.

# అవినీతి అధికారులకు బీర్ల అయిలయ్య వత్తాసు పలకడం విడ్డూరం

## -బీజేపీ పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ కుమార్

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

యాదగిరిగుట్ట పట్టణంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ కుమార్ బుధవారం విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బర్లీ ఐలయ్య గతంలో ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిగా ఉన్న సమయంలో అవినీతి ఉద్యోగుల నుంచి నిరంతరం మాట్లాడుతూ బదిలీలు చేపట్టాలని నిరసనలు చేసి ఇప్పుడు అధికారంలోకి రాగానే అవినీతి అధికారులను బదిలీ చేయవద్దని ఏకంగా అసెంబ్లీలోనే మాట్లాడడం విడ్డూరమని అన్నారు. మంగళవారం అసెంబ్లీ సమావేశాలలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆలయ ఉద్యోగుల పిల్లల విద్యా సంవత్సరాన్ని దృష్టిలో పెట్టుకొని ఆలయ ఉద్యోగుల బదిలీలు ఆరు నెలలు వాయిదా వేయాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కొరడం పలు అనుమానాలకు తావిస్తుందని అన్నారు. ఒక్కప్పుడూ ఆలయ ఉద్యోగులు స్తానికంగా ఉండాల్సింది పోయి ఎక్కువ శాతం మంది హైదరాబాద్ నుండి రాకపోకలు సాగిస్తున్నారని మాట్లాడిన అయినా విద్యా సంవత్సరం అని మాట్లాడడం సిగ్గుచేటన్నారు. బదిలీలను ఆపడం కేవలం డబ్బులు దండుకోవడానికా లేదంటే ఉద్యోగులతో కుమ్మక్కై కొండపైన అవినీతిని పెంచుకోవడానికా అని విమర్శించారు.




యాదాద్రి భువనగిరి వార్త



# సీపీఎం పార్టీ నాయకులు అరెస్టు

*గుండాల ప్రభాతవార్త:*



మండలంలో సీపీఎం పార్టీ నాయకులు మధ్యపురం రాజు, పోతన బోయిన సత్యనారాయణ, ఖలీల్లను అరెస్టు చేసి గుండాల పోలీస్ స్టేషన్లోనే నిర్భందించారు. రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని హైదరాబాద్లోని ఇందిరా పార్క్ వద్ద చేపట్టిన ఆందోళన కార్యక్రమాలకు మద్ధతునిస్తున్న సిపిఎం నాయకులను అక్రమ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్భందించడాన్ని సీపీఎం మండల నాయకులు మధ్య పురం రాజు, పోతరబోయిన సత్యనారాయణ, ఎండి.ఖలీల్లు ఖండించారు. కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు, కార్మికులు, ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చకపోగా అక్రమ నిర్భంధాలకు పాల్పడుతుందని విమర్శించారు. ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# మరమ్మతు పనులు చేపట్టాలని తీవ్ర నిరసన

*గుండాల ప్రభాతవార్త:*



గుంతల మయంగా మారిన బీటీ రోడ్లకు మరమ్మత్తులు చేసి మట్టి రోడ్లను బీటీ రోడ్లు వేయాలని సీపీఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కమిటీ సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సీతారాంపురం-వెల్మజాల గ్రామాల మధ్య ప్రధాన రోడ్డుపై సీపీఎం పోరు బాటలో భాగంగా జెండాలను ప్రదర్శించి నిరసన తెలిపారు. సత్యనారాయణ, ి.ఖలీల్, సీతారాంపురం గ్రామస్తులు వనం రాజు, భీమిరెడ్డి, నవీన్, మల్లేష్, బక్కయ్య, లచ్చయ్య పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్గా వెల్లంకి పురుషోత్తం రెడ్డి

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని రెడ్ క్రాస్ సొసైటీ భవనంలో బుధవారం పట్టణ రెడ్ క్రాస్ కమిటీ సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు దిడ్డి బాలాజీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పట్టణ కమిటీ చైర్మన్గా వెల్లంకి పురుషోత్తం రెడ్డి, వైస్ చైర్మన్గా ఈ.మల్లేశం, కార్యదర్శిగా గడ్డం శ్రీనివాస్, కోశాధికారిగా కందుల శ్రీనివాస్, డైరెక్టర్లుగా కే.చంద్రశేఖర్, ఎండి.సుజాయిత్ అలి, చల్ల గురుగుల రఘుబాబు, బండారు శ్రీనివాసరావు, లింగా కిరణ్, కే.రఘునందన్, జిట్ట భాస్కర్ రెడ్డి, సోమ సాయికిరణ్, ఆవుల వినోద్, డాక్టర్ అనిల్ రెడ్డి, మెమోరి అశోక్, లావణ్యరాజ్లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డైరెక్టర్ షేక్ అమీద్ బాషా, బి.రాంబాయిలు ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు.

# సాగర్ ఎడమ కాలువ నీటి విడుదల తేదిని అధికారికంగా ప్రకటించాలి

### జిల్లా కమిటి సభ్యుడు ధనుంజయనాయుడు

నేరేడుచర్ల జూలై 31 ప్రభాతవార్త

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సమృద్ధిగా నీటి వరద వస్తున్నందున ప్రభుత్వం సాగర్ ఎడమ కాలువకు నీటి విడుదల తేదిని వెంటనే అధికారికంగా ప్రకటించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్య.కా.సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు కోరారు. బుధవారం ఆయన నేరేడుచర్లలో సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గత వానాకాలం, యాసంగి పంటలకు నీటి లభ్యత లేకపోవడంతో నీటి విడుదల చేయలేకపోయారని, ఇప్పుడు నీరు సమృద్ధిగా లభించే అవకాశం ఉన్నట్లుగా కృష్ణ పరివాహక ప్రాంతాల్లోని వరదలు చూస్తే అర్థమవుతుందని, ముఖ్యంగా ఉమ్మడి నల్లగొండజిల్లాలో చెరువులు ఎండిపోయి, భూగర్భ జలాలు అడుగంటి పోయి మనుషులకు, పశుపక్ష్యాదులకు తాగునీటి సమస్య ఏర పడి గత కొన్ని నెలలుగా తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారని అన్నారు. చెరువులు నింపేందుకు ప్రధమ ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కృష్ణ పరివాహక ప్రాంతంలో వస్తున్న వరద చూస్తుంటే రాబోయే 15 రోజుల్లో సాగర్ గేట్లు కూడా ఎత్తే పరిస్థితి వస్తుందని అర్థమవుతుందని, సాగర్ ఎడమ కాలువ పరిధిలో రైతులు ఇప్పటికే



నారుమడులు పెంచుకొని ఉన్నారని, ప్రస్తుత వానాకాలం పంటకు కావలసిన ఏర్పాట్లు అన్నదాతలు చేసుకున్నారని అదను దాటుతుందని ప్రాజెక్టుల్లో నీరు వస్తున్నందున ప్రభుత్వం తక్షణమే నీటి విడుదల తేదిని ప్రకటించి రైతులకు సకాలంలో నీరందించాలని కోరారు. ఈ సమావేశంలో మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, దామరచర్ల సైదులు తదితరులు పాల్గొన్నారు

# కాలువలు ఇలా సాగు నీరు వెళ్లేది ఎలా

నేరేడుచర్ల జూలై 31 ప్రభాతవార్త

నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోని మేజర్, మైనర్ కాలువలు అధ్వాన్న స్థితిలో ఉండటంతో సాగు నీరు ఎలా సరఫరా అవుతుందని అన్నదాతలు ప్రశ్నిస్తున్నారు. సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులో సమృద్ధిగా నీరు వస్తుండటంతో ఆగష్ట్ 2న సాగర్ నీటిని విడుదల చేస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తుంది. గత సంవత్సరం కృష్ణ పరివాహక ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో ప్రాజెక్టుల్లో నీరు రాకపోవడంతో వానాకాలం, యాసంగి పంటలకు నీరు విడుదల చేయలే దు. దీంతో మేజర్, మైనర్ కాలువలకు మరమ్మతులు చేయకపోవడంతో కాలువల్లో పిచ్చి మొక్కలు మొలవడం, రాళ్లు, రప్పలతో నిండి ఉండటంతో ప్రభుత్వం ఈసంవత్సరం నీరు విడుదల చేసే ప్రకటనతో రైతులు ఒకవైపు హర్షం వ్యక్తం చేస్తున్నప్పటికీ మరొకవైపు కాలువల పరిస్థితి అధ్వాన్నంగా ఉండటంతో చివరి భూములకు నీరు ఎలా అందుతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో నుండి ప్రవహిస్తున్న ఆర్ 3 కాలువ వెంట అక్రమంగా ఉన్న గృహల నుండి వచ్చే మురుగునీరు, చెత్త చెదారం, కూరగాయలు, మాంసం మార్కెట్ల నుండి వచ్చే వ్యర్థాలు



వేస్తుండటంతో సాగర్ కాలువ మురికి కాలువగా తయారైంది. దీంతో నీరు ఎలా సరఫరా అవుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నీరు వచ్చే సమయానికి కాలువల్లో ఉన్న పిచ్చి మొక్కలు, చెత్త చెదారంను తొలగించి చివరి భూములకు నీరందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

### - సిపిఐ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 31 ప్రభాతవార్త

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు పూర్తి అన్యాయం జరిగిందని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలోని అమరవీరుల స్మారకభవనంలో జరిగిన సిపిఎం నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించడంలో వివక్షత చూపారన్నారు. బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగినా తెలంగాణ ప్రాంత బిజెపి ఎంపిలు నోరు మెదపడం లేదని రాష్ట్ర ప్రజలకు వారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పోరాటం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసే న్యాయబద్ధమైన పోరాటాలకు సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై నిధులు కేటాయించకుండా



మాటలతోనే సమయం గడుపుతుందని వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యవర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, జిల్లా కమిటి సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు, నర్సయ్య, పోసనబోయిన హుస్సేన్, శీలం శ్రీను, జక్కుల వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారికి సహస్రనామ ఫల పుష్పార్చన

హుజూర్‌నగర్‌రూరల్ జూలై 31 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీశాల్మలి కంద ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దివ్యక్షేత్రంలో బుధవారంబహుళ ఏకాదశి సందర్భంగా స్వామివారికి సహస్రనామ ఫల పుష్పార్చన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన మిర్యాల పురుషోత్తం శ్రీలత దంపతులకు ఆలయ కమిటీవారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని మిర్యాలగూడకు చెందిన సక్కుబాయమ్మ, రాహుల్, మౌనిక, దేవాన్ష్, సుకుమార్‌లు సహకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఎం.పి.లక్ష్మణ్‌రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, వెంకటేశ్వర్లు, సైదులు, మహేందర్, ఆలయ సిబ్బంది గుమ్మెత గోవిందరెడ్డి, యరగాని కిరణ్‌గౌడ్, రమేష్‌గౌడ్, ఉపేందర్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




హుజూర్ నగర్ వార్త

# నేడు ప్రజా సంఘాల ర్యాలీని జయప్రదం చేయాలి

నేరేడుచర్ల జూలై 31 ప్రభాతవార్త




పిడిఎస్‌యు , పివైఎల్, పిడిఎస్‌యు, ఐఎఫ్‌టియు సంఘాల ఆధ్వర్యంలో నేరేడుచర్లలో ఆగష్ట్ 1న గంజాయి, మత్తు పదార్థాలను నిషేధించాలని నిర్వహించే ప్రజా సంఘాల ర్యాలీని జయప్రదం చేయాలని ఆయా సంఘాల ప్రతినిధులు కోరారు. బుధవారం నేరేడుచర్లలో ఆయా సంఘాల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు నేతలు మాట్లాడుతూ రోజు రోజుకు మద్యం , మత్తు పదార్థాల బారిన పడి యువత, ప్రజలు తమ అమూల్య జీవితాలను కోల్పోతున్నారని, ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నదని వెంటనే వాటిని నిషేధించాలని కోరుతూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పిడిఎస్‌యు నియోజకవర్గ అధ్యక్షురాలు చెన్నబోయిన లక్ష్మి, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, పివైఎల్ జిల్లా నాయకులు వాసా కరుణాకర్, పిడిఎస్‌యు నాయకులు రెడ్డిపల్లి వినయ్‌లు ఉన్నారు.

# కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ ప్రతుల దగ్ధం



హుజూర్‌నగర్‌టౌన్ జూలై 31 ప్రభాతవార్త

సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) కేంద్ర కమిటి పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం హుజూర్‌నగర్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో రైతులకు అన్యాయం చేసిన విషయాన్ని నిరసిస్తూ బడ్జెట్ ప్రతులను పట్టణంలోని ప్రధాన రహదారిపై బుధవారం సంఘ నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర కౌలు రైతుల రాష్ట్ర కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణలు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపిప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ బడ్జెట్‌లో తక్కువ నిధులు కేటాయించడం రైతులను మోసం చేయడమే అన్నారు. రాబోయే కాలంలో ఐక్య రైతు సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ రైతులకు మద్దతుగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర సమితి సభ్యుడు ఎల్లావుల రాములు, దేవరం మల్లీశ్వరి, గుండు వెంకటేశ్వర్లు, దొంతగాని సత్యనారాయణ, పొనుగుపాటి వాసుదేవరావు, జక్కుల రమేష్, మామిడి నర్సయ్య, జడ శ్రీనివాస్, ఎల్లావుల రమేష్, సుందరి పద్మ, ఉమ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ సమస్యలను వెంటనే పూర్తి చేయాలని సీఎంకు ఎమ్మెల్యే వినతి

తిరుమలగిరి ప్రభాతవార్త:

తుంగతుర్తి నియోజకవర్గంలో ఉన్న పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అసెంబ్లీలోని సీఎం కార్యాలయంలో కలిసిన తుంగతుర్తి నియోజకవర్గానికి సమస్యలపైన సంబంధించి అసెంబ్లీ సమావేశంలో తెలియజేసిన పెండింగ్ పనులు పూరనఇత చేయాలని వినతిపత్రం ద్వారా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ముఖ్యమంత్రికి వివరించి, త్వరలో వీటికి నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలని ఆయన వినతిపత్రం అందజేశారు.






తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

## గ్రామపంచాయతీ వర్కర్స్ ముందస్తు అరెస్టు

పెద్దవూర, జూలై 31 ప్రభాతవార్త:



పెద్దవూర మండల గ్రామపంచాయతీ యూనియన్ ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి గ్రామపంచాయతీ వర్కర్స్ వారి డిమాండ్స్ కోసం హైదరాబాద్‌కి పోతుంటే అక్రమంగా పోలీసులు రాత్రి 12గంటలకు అరెస్టు చేశారు. ఆ అరెస్టును గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కూన్‌రెడ్డి మంగారెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ అక్రమ అరెస్టును తీ్రంగా యూనియన్ నాయకులు ఖండిస్తున్నారు. ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి గ్రామపంచాయతీ కార్మికులు కనీస వేతనం రూ.26వేల ఇవ్వాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని బీమా సౌకర్యం కల్పించాలని కార్మికులందరిని ఫర్మినెంట్ చేయాలని ఈఈ, పీఎఫ్ ఇవ్వాలని మొదలైన డిమాండ్‌ల కొరకు హైదరాబాద్ వెళ్లుతుంటే అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో యూనియన్ మండల అధ్యక్షులు కూన్‌రెడ్డి మంగారెడ్డి, ప్రధాన కార ్యదర్శి ఊరే ప్రభాకర్, ఉపాధ్యాక్షులు మట్టపల్లి అంజిరెడ్డి, ఏసు తదితరులు ఉన్నారు.

## గ్రామంలోని సమస్యలు పరిష్కరించాలి

పెద్దవూర, జూలై 31 ప్రభాతవార్త:




మండలంలోని పులిచర్ల గ్రామంలోని పలు సమస్యలు పరిష్కరించాలని బుధవారం తహసీల్దార్ సరోజకు వినతి పత్రంను మాజీ సర్పంచ్ వీరబోయిన వెంకటయ్య అందించారు. ఈ సందర్భంగా వినతిలో వీధి దీపాలు వెలగక పోవడం వలన చీకట్లో నడవాలంటే భయకరమైన పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. కుక్కలు, విషసర్పాలు స్వైర విహారం చేస్తున్నాయి. అలాగే వర్షకాలం చేయబట్టి దోమలు విపరీతంగా పెరిగి టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ భారిన పడి గ్రామస్తులందరూ ఆసుపత్రుల పాలు అవుతున్నారని పేర్కొన్నారు. ఇట్టి సమస్యలు పరిష్కరించాలని వినతిలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మీజ ఉపసర్పంచ్ బొడ్డుపల్లి చిరంజీవి, మాజీ వార్డు మెంబర్ బుడిపాక సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్సీ ప్రకటించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు

మద్దిరాల, జూలై 31 ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వ పీఆర్సీ ప్రకటించి గతంలో రూ.24వేల514 జీతం ఉండగా ఇప్పుడు ప్రభుత్వం రూ.31వేల జీతాన్ని ప్రకటించడం జరిగింది. ప్రభుత్వానికి తెలంగాణ సాంస్కృతిక సారధి గంట భిక్షపతి కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట ్లాడుతూ తెలంగాణ సాంస ్కృతిక సారధి ఏర్పడి పది సంవత్స రాలు కావొస్తున్నప్పటికీ కళాకారుల జీవితం కొంత వరకు చాలిచాలని జీతాలతో కళాకారులు ఇబ్బందులు పడ్డటు వంటి పరిస్థితుల్ని బుధవార తెలంగాణ ప్రభుత్వం సారధి కళాకారులకి తెలంగాణ సాంస్కృతిక కళాకారులకి పీఆర్సీ పెంచి జీతాలు అందించినందుకు



రుణపడి ఉంటామని ప్రభుత్వ సంక్షేమ పథకాలని ప్రజల్లోకి నిరంతరం అవగాహన కల్పిస్తూనే ఉంటామని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా సారధి కళాకారులు పనిచేస్తామని తెలియజేశారు.

## నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ జిల్లా చైర్మన్‌గా గోపగాని రమేష్ గౌడ్

తుంగతుర్తి, జూలై 31 ప్రభాతవార్త:



సూర్యాపేట జిల్లా జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ చైర్మన్‌గా తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన గోపగాని రమేష్ గౌడ్‌ను నియమిస్తూ హైదరాబాద్‌లోని తెలంగాణ సారసత్వ పరిషత్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ఎన్సీ ఆర్సీ జాతీయ చైర్మన్ డాక్టర్ ఎంవీఎల్ నాగేశ్వర్‌రావు, తెలంగాణ చైర్మన్ డాక్టర్ నలమాస శ్రీకాంత్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలోని వినియోగదారులు వివిధ రకాల వస్తువుల కొనుగోలు సమయంలో ఎలాంటి అన్యాయాలకు గురికాకుండా తగిన అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. వినియోగదారులు మోసపోతే కనూ ్స్యమర్ ప్రొటెంక్షన్ రైట్ యాక్ట్ వినియోగించుకొని న్యాయం పొందాలన్నారు. తన నియమాకానికి సహకరించిన కన్స్యూమర్ రైట్ కమిషన్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నాగారం ఎస్ఐగా ఐలయ్య

నాగారం 31 ప్రభాతవార్త

నాగారం పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా ఐలయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో గతంలో నల్గొండ సిసిఎస్ ఎస్ఐగా పనిచేసి బదిలీపై నాగారం పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన వెంకట్‌రెడ్డి బదిలీపై న ల్గొండ విఆర్‌కి బదిలీపై వెళ్లినట్లు తెలిపారు.



## బస్ డిపో ఏర్పాటు చేయాలని అఖిలపక్ష మీటింగ్ ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు

తిరుమలగిరి ప్రభాతవార్త:

తిరుమలగిరి మండల కేంద్రంలో బస్ డిపో ఏర్పాటు కోసం పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎవరెస్టు యూత్ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి కటుకూరి ఉపేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం తిరుమలగిరిలో బస్ డిపో నిర్మాణం కోసం కృషి చేయుటకకు అఖిలపక్ష పార్టీలన్ని ఏకమై సమావేశం నిర్వహించుకోవడం హర్షనీయమని, అలాగే తిరుమలగిరి మండలంలో ఉన్న ప్రతి ఒక్క రాజకీయ పార్టీ నాయకులు అంతా ఏకమై డిపో నిర్మించే వరకు కృషి చేయాలని తెలిపారు.



## ఫిజియోథెరపీ డాక్టర్ పరామర్శించిన లక్ష్మయ్య

తిరుమలగిరి ప్రభాతవార్త:



తిరుమలగిరి మండల కేంద్రం చెందిన ఫిజియోథెరపీ డాక్టర్, లైవ్ క్లబ్ కోశాధికారి గాజరబోయిన సురేష్ ప్రమాదవశాస్తు యాక్సిడెంట్ అవ్వడంతో సూర్యాపేట శ్రేష్ట హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ సందర్భంగా బుధవారం సురేష్‌ను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ప్రెస్ ఇంచార్జ్ కందుకూరు లక్ష్మయ్య పరామర్శించారు.

# రుణమాఫీలో లబ్ధి చేకూరని రైతులు

## -విచారణ చేపట్టిన అధికారులు

*పరకాల, జులై 31, ప్రభాతవార్త*



పరకాల మండలంలోని 10 గ్రామాలకు చెందినరైతులకు రుణమాఫీ కాకుండా ఒక్కొక్కరి పేరు మీదా రెండు అకౌంట్లు ఉన్నాయి. ప్రభుత్వం రెండు విడతలుగా రూ. లక్ష50వేల పంట రుణాల మాఫీ జాబితాను ప్రకటించింది. ఆ గ్రామాలకు చెందిన రుణమాఫీ పొందడానికి రైతులు పిఎసిఎస్‌కు వచ్చి జాబితాను పరిశీలించగా రుణమాఫీ కాలేదు. దీంతో రైతులు, అధికారులను ప్రశ్నించగా ఒక్కొక్కరిపై రెండేసి అకౌంట్లో ఉన్నట్లు తెలపడంతో రైతులు కంగుతిన్నారు. రైతుల ఫిర్యాదు మేరకు జిల్లా నోడల్ అధికారి దేవేందర్‌రెడ్డి బుదవారం పరకాల పిఎసిఎస్‌లో తనిఖీలు చేపట్టారు. రాష్ట్ర పభుత్వం రైతంగానికి రుణమాఫీ చేసినప్పటికీ, అధికారుల తప్పిదాల మూలంగా రైతులు రునమాఫీకి నోచుకోవడం లేదు. లక్ష రూపాయలు లక్షన్నర రూపాయల, మార్ఘు జరిగినప్పటికి ఎక్కువ మొత్తంలో రైతులకు రెండు అకౌంట్లు రుణమాఫీ ఆగిపోయింది. ఈ పరిస్థితి ప్రతి గ్రామంలో మందికి ఉందంటే అధికారుల తప్పిదాల వల్లనేనని తెలుస్తోంది. రెండు అకౌంట్ మూలంగా కొంత మంది రైతులకు మాఫీ నిలిచిపోవడంతో రైతుల ఖాతాల్లో డబ్బులు జమా కావడంతో రుణమాఫీ కానీ రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ప్రబుత్వం సత్వరమే తప్పుగా నమోదైన వాటిని సరి చేస్తే అర్హలైన రైతంగానికి సకాలంలో రుణమాఫీ అందనుందని లేని పక్షంలో రుణమాఫీ ప్రబుత్వం ప్రకటించిన్పటికి పిఎసిఎస్ అధికారుల తప్పిదాల వల్ల రైతంగానికి రుణమాఫీ నిలిచిపోతుందని రుణమాఫీ అందని రైతులు న్యాయం చేయాలని పిఎసిఎస్ చుట్టూ తిరుగుతున్నారు. అధికారులు సత్వరమే స్పందించి సమస్య తీర్చాల్సిన అవసరం ఉందని, గతంలో రైతులకు రుణాలు అందించే క్రమంలో డాటా ఎంట్రీ ఆపరేటర్ తప్పిదం వల్ల రైతులకు రెండు అకౌంట్లు చుపుతున్నాయని అధికారులు చెప్పడం గమనార్హం.

# తల్లిపాలు శిశువుకు శ్రేయస్కారం

## -జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి

*మహబూబాబాద్,జూలై31,ప్రభాతవార్త*



తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కారం అని మహబూ బాబాద్ వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావ తిబాయి అన్నారు. బుధవారం వారు మాట్లా డుతూ ఆగస్టు 1 నుండి 7వరకు తల్లిపాల వారోత్స వాలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. శిశువు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే త్రాగించా లన్నారు. కాన్పు అయిన మొదటి కొద్ది రోజులు తల్లిపాలు చిక్కగా, పసుపురంగులో ఉంటాయని వాటిని ముర్రుపాలు లేదా కొలాస్ట్రం అంటారన్నారు. ఈ పాలలో ప్రొటిన్లు, రోగనిరోధక శక్తిని పెంచే గుణం ఉంటుందన్నారు. వీటికితోడు విటమిన్ ఎ,బిలతో పాటు తగినంత ఐరన్ కూడా ఉంటుందన్నారు. ముర్రుపాలు బిడ్డకు సంజీవని వంటివని ఇవి అమృతంతో సమానం అన్నారు. ముర్రుపాలతో శిశువు చక్కగా పెరుగుతారని అప్పుడే పుట్టిన బిడ్డ ప్రేగులకు జీర్ణశక్తిని బాగా ఉంచడంలో తొడ్పడుతాయన్నారు. అంతేగాక కామెర్లు, విరేచనాల వంటి ప్రమాధకరమైన రోగాల నుండి కాపాడుతాయని 6నెలల వరకు బిడ్డకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు. తల్లిపాలు తెలికగా అరుగుతాయని ఇవి శుభ్రంగా ఎటువంటి క్రిములు లేకుండా ఉంటా యన్నారు. తల్లిపాలు పిల్లలను శ్వాసకోస వ్యాదులు, అలర్జీలు, ఆస్తమా, చర్మ వ్యాదుల నుండి రక్షిస్తాయన్నారు. అదేవిధంగా పుట్టిన బిడ్డకు పంచదార నీళ్లు, తేనె, ఆవు పాలు, గోమూత్రం పడ్డవద్దన్నారు. శిశువుకు ఆరు నెలలు పూర్తి అయ్యేవరకు తల్లిపాలు తప్పా మరే ఇతర పదార్ధాలు ఇవ్వవద్దని సూచించారు. బిడ్డకు పాలిచ్చే సమయంలో బిడ్డ తల, శరీరం అడ్డంగా ఉండేలా చూసుకోవాలన్నారు. బిడ్డ శరీరం పూర్తిగా తల్లి ఒడిలో ఉంచినందు వల్ల తల్లికి, బిడ్డకు చక్కని బంధం ఏర్పడుతుందన్నారు. తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# సర్పంచ్ ఎన్నికల కసరత్తు షురూ

## -సీఎం ప్రకటనతో మొదలైన ఎన్నికల సందడి

## -అధికార పార్టీలో పెరుగుతున్న ఆశావాహులు

*పరకాల-ప్రభాతవార్త:*

గ్రామ పంచాయతీ ఎన్నికలు వీలైనంత తొందరలో నిర్వహించాలని ప్రభుత్వం,నిశ్చయిండంతో రిజర్వేషన్ల, ఆర్భటంలో ఆశావాహులు గ్రామ పంచాయతీ ఎన్నికలకు అధికార యంత్రాంగం సిద్ధమవుతోంది. గ్రామ పంచాయతీ ,ఎన్నికలకు అధికార యాంత్రాంగానికి సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రక్రియ వీలైనంత త్వరగా పూర్తిచేయాలని ఆదేశించడంతో ఆగస్టు,మొదటి వారంలోని కొత్త ఓటర్ జాబితాను పూర్తిచేసి నిర్థిష్ట గడువులోగా నివేదిక ఇవ్వాలని బీసీ కమిషన్‌కు సూచించిన నేపథ్యంలో గ్రామపంచాయతీ ఎన్నికలు త్వరలోనే జగురుతాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.పరకాల డివిజన్ వ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయతీలకు గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన కొత్త పంచాయతీలు అదికంగా ఉండడంతో వార్డులకు ఎన్నికల ఏర్పాట్లు ప్రారంభించే అవకాశం ఉంది అని అన్నారు.బీసీ కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా ప్రభుత్వం ఎన్నికలు నిర్వమించే అవకాశం ఉంది.ఈ నేపథ్యంలో ఆగస్టులో ఎన్నికలు జరుగుతాయన్న ప్రచారం జోరుగా సాగుతోంది.ఓటర్ గుర్తింపు ప్రక్రియ పూర్తి చేయాలని సీఎం ఆదేశించడంతో గ్రామాల్లో సందడి నెలకొంది.

### ఫిబ్రవరి 2 నుంచి ప్రత్యేక పాలన..

గ్రామ పంచాయతీ పాలక వర్గాల పదవీకాలం 2024 ఫిబ్రవరి ఒకటవ తేదీతో ముగిసింది.పంచాయతీ ఎన్నికలు సకాలంలో నిర్వహించాల్సి ఉన్న లోక్‌సభ ఎన్నికలు రావడంతో వాయిదా పడ్డాయి.దీంతో ప్రభుత్వం ఫిబ్రవరి రెండు నుంచి స్పెషల్ ఆఫీసర్లను నియమించి పాలన కొనసాగిస్తోంది.జూన్ 4వ తారీఖున,ఎన్నికల ఫలితాలు వెలుబడిన వెంటనే ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహిస్తుందని అనకున్నారు,కానీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు సకాలంలో అమలు చేయకపోవడం వల్ల ఓటర్లలో వ్యతిరేకత ఏర్పడితే స్థానిక సంస్థల్లో నష్టం జరుగుతుందన్న భయంతోనే ప్రభుత్వం ఎన్నికలను వాయిదా చేస్తుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

### రిజర్వేషన్ల గందరగోళం...

గ్రామ పంచాయతీ మండల జిల్లా పరిషత్ ఎన్నికల్లో ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లు ఉంటాయా లేక మారుస్తారా అనే గందరగోళం నెలకొంది.బిఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన నూతన గ్రామపంచాయతీ చట్ట ప్రకారం గత ఎన్నికల్లో రిజర్వు అయిన స్థానాలే ఈసారి కూడా ఉండే అవకాశాలు ఉన్నాయి.వచ్చే ఐదేళ్లు కూడా ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లు కొనసాగుతాయని కొన్ని వర్గాల నుంచి వచ్చిన విజ్ఞప్తుల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్లు మారుస్తుందా లేక వాటిని కొనసాగిస్తుందా అనే సందేశాలు కలుగుతున్నాయి.

### కాంగ్రెస్‌లో పెరుగుతున్న ఆశావాహుల సంఖ్య...

ప్రభుత్వం మారడంతో అదికారంలో ఉన్నందున గెలుపు సులభం అవుతుందన్న నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలో ఆశావాహుల సంఖ్య రోజుకు పెరుగుతుంది.గ్రామాల్లో తాజా,మాజీ,సర్పంచ్‌లతో పాటు గత ఎన్నికల్లో ఓడిపోయిన వారు సర్పంచ్ పదవిని దక్కించుకునే ప్రయత్నాలు ప్రారంబించారు.యువత సర్పంచ్ కావాలన్న పటుట్దలతో ఉన్నారు.తమకు సర్పంచ్‌గా పోటి చేసే అవకాశం అదికంగా ఉండే అవకాశాల మెండుగగా ఉన్నాయి.అందుకే సర్పంచులుగా పోటీ చేయాలని బావిస్తున్న అశావాహులు ఇప్పటి నుంచే తమ వారిని తీసుకెళ్లి ఎమ్మెల్యేతో పాటు మండల, జిల్లా స్థాయి నాయకులను ప్రభావితం చేస్తున్నారు.సర్పంచ్ పదవి దక్కించుకోవడానికి ఎంత ఖర్చైనా వెనుకాడేది లేదని తేల్చి చెబుతున్నారు.అధినాయకులకు నమ్మకం కలిగించే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతుండడం గమనార్హం.



# ఎన్ఎస్‌ఏ లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

## ములుగు డీఈఓ జి. పాణిని

*ములుగు, జూలై 31, ప్రభాతవార్త :*



నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే పై ఎమ్మార్పీలకు జిల్లా స్థాయిలో శిక్షణ కార్యక్రమం సమగ్ర శిక్ష క్వాలిటీ కో ఆర్డినేటర్ కాటం మల్లారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఈఓ జి. పాణిని మాట్లాడుతూ మన రాష్ట్రాన్ని న్యాస్‌లో ఉన్నత స్థానానికి చేరుకునేలా మండల స్థాయిలో ఎమ్మార్పీలు శిక్షణ ఇవ్వాలని దానికి అనుగుణంగా నేర్చుకోవాలని ఆయన సూచించారు. శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలు కాంప్లెక్స్ సమావేశంలో ఉపాధ్యాయులకు తద్వారా క్షేత్ర స్థాయిలో విద్యార్థులకు చేరేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన సూచించారు. క్వాలిటీ కో ఆర్డినేటర్ మల్లారెడ్డి మాట్లాడుతూ నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే యొక్క ఉద్దేశ్యం దానిలో మనం సాధించ వలసిన ప్రగతిని గురించి చేయవలసిన కృషి గురించి చెప్పి తగిన శిక్షణను పొందాలని దానికి అనుగుణంగా ఎమ్మార్పీలు తగు శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ కృష్ణ, శ్రీకాంత్, సముద్రాల శ్రీనివాస చారి, హమీద్, సతీష్ కుమార్, ఆగయ్య, మధుసూదన్, రాయప్ప, కందాల రామయ్య వ్యవహరించగా జిల్లాలోని కాంప్లెక్స్ పర్సన్లు పాల్గొన్నారు.

# ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్ డేట్‌ను పొడిగించాలి

## -డీఈవో ద్వారా బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కమీషనర్‌కి వినతి

*నర్సంపేట, జులై 31, ప్రభాతవార్త*



ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మీషనళ్ పొందేందుకు వివిధ గురుకుల కళాశాలలో ప్రభుత్వ ప్రైవేటు జూనియర్ కళాశాలలో అడ్మీషన్ పొందుతున్న క్రమంలో కొంత మంది విద్యార్థులు చిన్న చిన్న సమస్యలతో ఒక కళాశాల నుండి వేరకొ కళాశాలకు మారుతున్న క్రమంలో విద్యా ర్థులు అడ్మిషన్ ఎడిట్ ఆప్షన్ చేయడంలో సాంకేతిక లోపం, నూతనంగా ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మీషన్ అయ్యేందుకు చాలా మంది విద్యార్థులు వివిధ కళాశాలలో అడ్మీషన్ అయ్యేందుకు సిద్దమవుతున్న తరుణంలో నేటితో అడ్మీషన్ డేటు ముగించడంతో చాలా మంది విద్యార్థులు అడ్మీషన్ కోల్పోయే ప్రమాదం ఉంది కాబట్టి బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కమిషనర్ స్పందించి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అడ్మీషన్ డేట్ పొడిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు, ప్రశాంత్, భూషణ్, రాజు, కృష్ణకర్, చంద్, కార్తిక్, ప్రమోద్, రఘు, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రైబల్‌వెల్ఫేర్ గురుకులంలో సీట్ల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

*నర్సంపేట, జులై 31, ప్రభాతవార్త*

పట్టణంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల గురుకులంలో పలు తరగతులలో ఉన్న ఖాళీలు పూర్తి చేయడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎం. సంగీత్ సాగర్ తెలిపారు. వరంగల్, కరీంనగర్ ఆర్సీవోల ఆదేశాల మేరకు ఈ భర్తీలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఐదవ తరగతిలో 12, 7వ తరగతిలో 1, 8వ తరగతిలో 1, ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపిసి, బిపిసిలలో 70 ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. విద్యార్థులు ఈ నెల 2 నుంచి 5వ తేది వరకు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె తెలిపారు.

# నూతన పద్ధతుల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి



తుర్కపల్లి ప్రభాతవార్త: ఉపాధ్యాయులు నూతన ఉత్తేజంతో నూతన పద్దతులలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఎంఈఓ జంగిటి కృష్ణ అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సముదాయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలో విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచాలని, నవంబర్‌లో జరగబోయే నేషనల్ అచీవ్మెంట్ టెస్ట్ పరీక్షల్లో మండల విద్యార్థులు మంచి ప్రతిభను కనబరిచే విధంగా పిల్లలను తయారు చేయాలని, జిల్లా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించే విధంగా చేయాలని అన్నారు. జిల్లా సెక్టోరియల్ అధికారి లింగారెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులుగా మనం అందించే సేవలను విద్యార్థులు, తల్లిదండ్రులు కలకాలం గుర్తుంచుకుంటారని, పాఠశాల ఉత్తమైన బోధనను అందించాలని, సమయపాలన పాటించాలని, మన పాఠశాలలోని సిడబ్ల్యూఎస్ఎన్ విద్యార్థులను గుర్తించి నమోదు చేయాలని ఉపాధ్యాయులను కోరారు. తుర్కపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎన్ఏఎస్ 2024 కొరకు విద్యార్థులను సన్నద్ధులం చేయాలని, దానికోసం ఏర్పాటు చేయబడిన ఈ సమావేశాన్ని సద్వినియోగం చేసుకొని రిసోర్స్ పర్సన్ సూచించిన విధంగా బోధన అభ్యర్థన ప్రక్రియలను కొనసాగించి మూడువ, ఆరవ, 9వ తరగతి విద్యార్థులను సన్నద్ధులకు చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్‌లు లక్ష్మీనరసింహారావు, శ్రీశైలం, శ్రీధర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# షీటీమ్స్, యాంటీ డ్రగ్స్‌పై అవగాహన సదస్సు

తుంగతుర్తి, జూలై 31 ప్రభాతవార్త:



సూర్యాపేట జిల్లా ఎస్పీ శ్రీ సన్ ప్రీత్‌సింగ్ ఆదేశాల మేరకు తుంగతుర్తి సీఐ శ్రీనివాస్, తుంగతుర్తి ఎస్ఐ ఏడుకొండల్ సూర్యాపేట షీటీం ఎస్ఐ నీలిమా తుంగతుర్తి మండల కేంద్రంలో సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో నందు 500మంది బాలికలకు షీటీమ్స్, మహిళల భద్రత, రక్షణ మత్తు పదార్థాలు, గంజాయి పైన అవగాహన కార్యక్రమాని ్న ఏర్పాటు చేయడం జరిగింది. తుంగతుర్తి సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ఆధ్వర్యంలో మహిళ రక్షణపై మత్తు పదార్థాలు, గంజాయిలపై పటిష్టంగా పని చేస్తున్నామని, విద్యార్థినిలు సమస్యలు ఉంటే ఉపాధ్యాయుల దృష్టికి అధికారుల దృష్టి తేవాలని, మానసిక ధైర్యం కలిగి ఉండాలని, అనుకూల, ప్రతికూల సమయాల్లో స్పందించేలా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. మెసెజ్‌లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమం నందు షీటీమ్ ్న హెడ్ కానిస్టేబుల్ యల్లారెడ్డి, తుంగతుర్తి పీఎస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ వెంకన్న, గోపి, రవి, భరోసా సెంటర్ నుండి మౌనిక, శృతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# యదేచ్ఛగా అక్రమంగా మట్టి

## స్పందించని అధికారులు, విమర్శిస్తున్న ప్రజలు





రాజాపేట ప్రభాతవార్త: ప్రత్యేక జేసిబిలు... అనుమతి లేని టిప్పర్లు... దొరలా దొంగతనంగా మట్టి రవాణా... ఈ తంతు రాజాపేట మండలంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలీస్ స్టేషన్ దగ్గర నుండి తహసిల్దార్ కార్యాలయం ముందు నుండి జరుగుతున్నప్పటికీ స్పందించకపోవడం పట్ల మండల ప్రజలు, రైతులు ఆరోపణలు గుప్పిస్తూ అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు రాజాపేట మండలం కేంద్రం నుండి నర్సాపురం వెళ్లే రోడ్డు మార్గం నుండి పోలీస్ స్టేషన్ దగ్గర నుండి తహసిల్దార్ కార్యాలయం ముందు నుండి టిప్పర్‌లలో మట్టి రవాణా ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న వెంచర్ స్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండా రవాణా అవుతుంది. ఈ విషయం రైతులు ప్రజల నుండి విమర్శలు వస్తున్నప్పటికీ పోలీసులు తహసిల్దార్‌లకు విలేకరులు నిజాలు తెలుసుకునే ప్రయత్నం చేయగా సరిగా స్పందించలేదు. దీంతో అనేక టిప్పర్లలో అక్రమ మట్టి రవాణా యదేచ్ఛగా సాగింది. ఇలా గత కొన్ని రోజుల నుండి అక్రమంగా మట్టి రవాణా జరుగుతుండగా అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడం పట్ల అనువ నాలకు బలాన్నిస్తోంది. అక్రమట్టి రవాణా కవరేజికి మీడియా బృందం వెళ్లగా దొంగతనంగా మట్టి తరలిస్తున్న టిప్పర్లు విలేకరుల కంటపడకుండా దాచి పెట్టారు. ఇప్పటికైనా అక్రమ రవాణా చేస్తున్న టిప్పర్లు, జెసిబిలను సీజ్ చేసి సంబంధిత యాజమాన్య ఓనర్లు డ్రైవర్లు వెంచర్ యజమానిలపై కేసు నమోదు చేయాలని రైతులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఏకాదశి పర్వదినం సందర్భంగా రాజాపేటలో నగర సంకీర్తన

## -మర్కుకు ఆశ్రమం ఆధ్వర్యంలో కార్యక్రమం

## -మూలమూర్తులకు పూలమాలల అలంకరణ దాత సీనియర్ న్యాయవాధి గొట్టిపాముల సాయి కృష్ణ, ఓబీసీ మండల అధ్యక్షులు బొంతు సుదాకర్‌లు





రాజాపేట ప్రభాతవార్త: ఏకాదశి పర్వదినం సందర్భంగా బుధవారం రాజాపేట మండలంలో పలు గ్రామాలలో ఆలయాల్లో ప్రత్యేక పూజలు నగర సంకీర్తన కార్యక్రమాలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నిర్వహించారు. రాజాపేటలో శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో, రఘునాథపురం, చల్లూరు, కాల్వపల్లి, గ్రామాలలో మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో జరిగింది. శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఏకాదశి పర్వదిన ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం ఏక నామంతో ఏకాదశి విశేషమైన రోజు పురస్కరించుకొని మండల కేంద్రమైన రాజాపేటలో ఉదయం నగర సంకీర్తన కార్యక్రమం జరిగింది. శ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండు రంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజాపేటలో ఉదయం శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రారంభమైంది. ప్రధాన వీధుల గుండా ఆలయాల సందర్శన చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. హరే రామ నామ జపంతో గ్రామంలో మార్మోగింది. అభయాంజనేయ స్వామి ఆలయం, శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయం, శివాలయం, మార్కండేయ స్వామి వారి ఆలయం, శ్రీ వెంకటేశ్వర స్వామి ్వారి(మఠం) ఆలయం, పుట్ట హను మాన్ ఆలయంల ముం దనుండి కార్యక్రమాన్ని కొన సాగిస్తూ దర్శనాలు చేసు కున్నారు. ఆలయాల్లో ప్రదక్షిణ చేసి పూజలు చేశారు. మర్కుకు శ్రీ భావానంద స్వామివారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్తన జరిగింది. మొదటగా ఆలయంలో ప్రతిష్ఠమూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. గోత్రనామాలతో అష్టోత్తర పూజలు జరిగాయి. ఈ కార్యక్రమం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. చివరగా ఆలయంలో శ్రీ భావానంద అష్టకం సామూహికంగా జరిగింది. భావానంద అష్టక పఠణం ద్వారా కలిగే మంచిని ఆలయ అర్చక స్వాములు వివరించారు. ఆలయంలోని ప్రతిష్ఠ దేవత మూర్తులకు పూలమాలల అలంకరణ దాతలు రాజాపేటకు చెందిన ప్రముఖ న్యాయవాది గొట్టిపాముల సాయికృష్ణ సంయుక్త దంపతులు, వంశీకృష్ణ, లక్ష్మీ, ప్రభాస్ కుటుంబ సభ్యులు, చల్లూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఓబీసీ మండల శాఖ అధ్యక్షులు బొంతు సుధాకర్ మానస దంపతులు, అక్షయ్, మణిరాజ్, బొంత లక్ష్మీనరసింహ, లక్ష్మమ్మ కుటుంబ సభ్యులు కాగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.